



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

వైఎస్ఆర్ కడప మరియు అన్నమయ్యజిల్లా

శనివారం 03 జనవరి 2026

పేజీలు - 08


# ఆగని 'అంబులెన్స్' దోపిడి




### అత్యవసరాల్లో "అధిక ఆదాయం

### ఎమర్జెన్సీ సేవల్లో ఆలస్యంహక్కుల ఉల్లంఘనే!

**అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడాల్సిన అంబులెన్స్‌లు, ప్రాణాలపైనే వ్యాపారం చేస్తున్నాయా? కడప జిల్లాలో అంబులెన్స్ డ్రైవర్లు, ఆపరేటర్లు అమానుషంగా అధిక మొత్తాలు వసూలు చేస్తూ బాధితులను మరింత బాధపెడుతున్న ఘటనలు అనేకం చోటుచేసుకుంటూనే ఉన్నాయి. మృతదేహాల వద్ద కూడా ధరలపై చర్చ పెట్టేస్తున్న ఈ దోపిడీ వ్యవహారం, కేవలం నైతిక లోపమే కాదు అది స్పష్టమైన నేరం. బాధితుల హక్కులు ఇలా ఉల్లంఘనకు గురవుతుంటే చట్టం ఎందుకు నిద్రపోతోంది?**

**కడప జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్:** కడప జిల్లాలో అత్యవసర వైద్య సేవలుగా ఉండాల్సిన అంబులెన్స్‌లు క్రమంగా ప్రాణాలపై వ్యాపారం చేసే వాహనాలుగా మారుతున్నాయన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. ప్రమాదం జరిగినా, హార్ట్ అటాక్ వచ్చినా, గర్భిణీ మహిళను ఆసుపత్రికి తీసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చినా, అంబులెన్స్ వచ్చేముందే కాదు, వచ్చిన తర్వాత కూడా బాధిత కుటుంబం ఎదుర్కొనే మొదటి ప్రశ్న వైద్యం కాదు ధర. ఈ అమానుష పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో చెప్పే ఘటన 2022 ఏప్రిల్ 18న తిరుపతి రుయా ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వెలుగులోకి వచ్చింది. మృతి చెందిన 10 ఏళ్ల

2లో

### జిల్లా కేంద్రం మార్పుపై

# నిరసన సెగలు



- శాంతియుత ర్యాలీలో పాల్గొన్న మైనార్టీలు
- యూనాని కాలేజిని రాయచోటిలోనే నిర్మించాలి
- క్రీడా పాఠశాలను ఏర్పాటు చేయాలి
- రాయచోటిని కడపలో కలపాలి
- జామియా మసీదు ప్రభుత్వ సర్కాజీ షర్ఫుద్దీన్

రాయచోటి జిల్లా కేంద్రం మార్పుపై రోజు రోజుకు నిరసనల సెగలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రం రాయచోటిని మార్చవద్దని రాయచోటి ప్రజలు ముక్తకంఠంతో శాంతియుత నిరసనలకు దిగుతున్నారు. ఈ నిరసనలు ప్రభుత్వ పెద్దలకు చేరేవరకు తమ నిరసనలు వెల్లిబుచ్చుతామని ప్రజలు అంటున్నారు. ఈ క్రమంలో శుక్రవారం నాడు ముస్లీం మైనార్టీ సోదరులు, వివిధ సంఘాల నాయకులు, కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రజలు శాంతియుత ర్యాలీ నిర్వహించారు.

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:**
ఈ ర్యాలీ ఠాణా సర్కిల్ నుంచి ప్రారంభమై బంగ్లా, బస్టాండు మీదుగా తహసీల్దార్ కార్యాలయం వరకు సాగింది. ఈ ర్యాలీలో జామియా మసీదు ప్రభుత్వ సర్కాజీ షరూద్దీన్ మాట్లాడుతూ రాయచోటిని మదనపల్లె కేంద్రంగా అన్నమయ్య జిల్లాను కొనసాగించడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని, ప్రజా ప్రయోజనాలను కాపాడటానికి, అభివృద్ధి జరగడానికి రాయచోటిని కడప జిల్లాలో కలపాలన్నారు. జిల్లా కేంద్రం మార్పుపై ఇటీవల మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం తీవ్ర నిరాశ మరియు వేదనను కలిగించిందన్నారు. రాయచోటి ప్రజల మనోభావాలు తెలుసు కోకుండా తీసుకున్న ఏకపక్ష నిర్ణయం చాలా బాధను కలిగించిందన్నారు. రాయచోటి చారిత్రక స్థితి ప్రకారం కడప జిల్లాలోనే ఉంచుతూ, ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించి ఉపసంహరించుకోవాలన్నారు. మదనపల్లె రాయచోటి నుండి దాదాపు 75 కిలోమీటర్ల దూరంలో ఉందని, కడప అయితే కేవలం 50 కిలోమీటర్ల దూరంలో ఉందని, పెరిగిన దూరం కారణంగా ప్రభుత్వ సేవలు, కోర్టులు, జిల్లా ఆసుపత్రులు, విద్యా మరియు ఇతర పరిపాలనా కార్యకలాపాలు పొందడంలో ప్రజలు ..మిగతా 2పేజీలో

### ఘనంగా నందలూరు సొసైటీ ఛైర్మన్

# ప్రమాణ స్వీకారం మహోత్సవం

### చమర్తి సారధ్యంలో బలిజ సామాజిక వర్గానికి పెద్దపీట

### అన్ని విధాల రైతులను ఆదుకుంటాం

### టీడీపీ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

### గత వైకాపా నాయకుల అవినీతిని కక్కిస్తా

### సొసైటీ ఛైర్మన్ పసుపులేటి ప్రవీణ్ కుమార్



**నందలూరు, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్ర బాబు సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతాంగ అభ్యున్నతిని అగ్ర ప్రాధాన్యంగా తీసు కొని, రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి చర్యను వేగవంతం చేస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు నందలూరు మండలం నందు పర్యటిస్తూ ముందుగా నందలూరు సొసైటీ ఛైర్మన్ ప్రవీణ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ మరియు డైరెక్టర్లు మాసపల్లె రమణ మరియు శివారెడ్డి చే నూతన ప్రమాణస్వీకారం చమర్తి జగన్ మోహన్ రాజు చేయించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సహకార సంఘాలు,రైతుల బలానికి పునాదులని, ..మిగతా 2పేజీలో

### భక్తుల పై దాడి చేస్తున్న ఆక్రమణదారులు

మైదుకూరు మేజర్‌న్యూస్:



### సోములవారిపల్లెవో రోడ్డు నిర్మాణానికి

# ఎమ్మెల్యే భూమిపూజ



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** మండలంలోని సోములవారిపల్లె పంచాయతీ పరిధిలోని పెన్నా నగర్ లో 1.30 కోట్ల రూపాయలతో రోడ్డు పనులకు శుక్రవారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పండుగ 2.0 క్రింద ఇప్పటికే సోములవారిపల్లె పంచాయతీలో గతంలో 1.30 కోట్ల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు నిర్వహించామని, ప్రస్తుతం మరో 1.30 కోట్ల రూపాయల వ్యయంతో పనులు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, ఎంపిడివొ సూర్యనారాయణ రెడ్డి, సోములవారిపల్లె పంచాయతీ కార్యదర్శి రాజేంద్రప్రసాద్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నాగరాజు, పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మి నారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.


సూర్య
www.suryaa.com
KADAPA కడప జిల్లా ANNAMAIAH అన్నమయ్య జిల్లా
శనివారం 03 జనవరి 2026

## ఘనంగా నందలూరు సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

(మొదటి పేజీ తరువాయి)



వాటిని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు కుటుంబంలో సుసంపన్నత చేకూరేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు.అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను వినిపించుకోవడమే,కాకుండా వాటికి తక్షణం పరిష్కారం చూపే సమర్థత,నిజాయితీ పక్షపాతం,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో మూల సూత్రాలు ఈ అభివ ృద్ధి పథంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు.అదేవిధంగా చమర్తి సారథ్యంలో బలిజ సామాజిక వర్గానికి పెద్దపీట వేశారని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు,బలిజ సామాజిక వర్గానికి చెందిన వారినే మండల పార్టీ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,క్లస్టర్ ఇన్చార్జ్లను నియమించినందుకు పార్టీ క్యాడర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో సొసైటీ వ్యవస్థను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలు చేశారని వైకాపా నాయకులు చేసిన అవినీతి అక్రమాలన్నీ వెలికి తీసి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతానని నాపై నమ్మకం వుంచి అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు కి క ృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్ రాజు కి ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు చమర్తికి క ృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోండి

### మలేరియా సబ్ యూనిట్ అధికారి టి.నరసింహారెడ్డి



**గోపవరం మేజర్న్యూస్:** మంచి ఆహార అలవాట్లను కలిగి సంపూర్ణ ఆరోగ్యవంతులు కావాలని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి నరసింహారెడ్డి అన్నారు. గోపవరం మండలంలో దళితవాడ మరియు జిల్లా పరిషత్ స్కూలులో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం జరిగింది. వైద్య సిబ్బంది ఫీవర్, లార్వా, ఇంటింటి సర్వే నిర్వహించి, ప్రజలకు మెరుగైన ఆహారం ఆరోగ్యం కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను గూర్చి వివరించడం జరిగింది. పాఠశాలలో హ్యాండ్ వాష్, శుభ్రత పై తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, మన ఇంటి పరిసరాలను మనమే శుభ్రత పెట్టుకోవాలన్నారు. భవిష్యత్తులో దోమ పుట్టకూడదు, కుట్టకూడదు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలోనే వైద్యం చేయించుకోవాలన్నారు. అందుకు తగ్గట్లుగా మందులు సమృద్ధిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ మహమ్మద్ ఖాసిం, ప్రధానోపాధ్యాయులు రమణయ్య, వైద్య సిబ్బంది గౌసియా, ఆశాలు, అంగన్వాడీ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రం మార్పుపై నిరసనల సెగలు...!

(మొదటి పేజీ తరువాయి)





తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఇకపోతే రాయచోటి ప్రజలకు కడప జిల్లా తో దీరికాల పరిచయాలు, బలమైన సామాజిక, ఆర్థిక సంబంధాలు ఉన్నాయని గుర్తు చేశారు. మా దైనందిన జీవితాలు, వ్యాపార లావాదేవీలు, విద్యా కార్య కలాపాలు, ఆరోగ్య సంరక్షణ అవసరాలు కడపతో అంతర్గతంగా ముడిపడి ఉన్నాయన్నారు. ఈ సంబంధాలను తెంచుకొని మదనపల్లెకు వెళ్లమంటే చాలా ఇబ్బందుకు గురవుతామని తెలిపారు. రెండు దశాబ్దాల తర్వాత రాయచోటిలోతెలుగుదేశం పార్టీ అభ్యర్థి విజయం సాధించారని, ఈ నియోజకవర్గంలో వేగవంతమైన అభివ ృద్ధి జరుగుతున్న తరుణంలో జిల్లా కేంద్రం మార్చి మదనపల్లెలో ఏర్పాటు చేయడంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు.

**యునాని వైద్య కళాశాల తరలింపు అన్యాయం:**
ప్రభుత్వ యునాని వైద్య కళాశాల మరియు ఆసుపత్రిని రాయచోటి ప్రాంతానికి కేటాయించి అనంతరం ఇదే యునాని వైద్య కళాశాలను ప్రొద్దుటూరుకు తరలించామని ఆరోగ్య మంత్రి చెప్పడంతో స్పష్టమైన అన్యాయం, పాలనపై విశ్వాసాన్ని కోల్పోయామన్నారు. సంకుచిత రాజకీయ కారణాల వల్ల రాయచోటి ప్రజలను శిక్షించవద్దని, అణగదొక్కవద్దని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ విషయాన్ని దయచేసి పునఃపరిశీలించాలని రాయచోటిని మదనపల్లె కేంద్రంగా ఉన్న అన్నమయ్య జిల్లాలో విలీనం చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలన్నారు. లేకుంటే రాయచోటిని కడప జిల్లాలో కలిపితే అభివృద్ధికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ ర్యాలీలో కుల, మత, పార్టీలకు అతీతంగా రాయచోటి ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం రాయచోటి తహసీల్దార్ నరసింహాకుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ర్యాలీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అర్బన్ పోలీసులు పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.

## ఆగని "అంబులెన్స్" దోపిడి

(మొదటి పేజీ తరువాయి)

బాలుడి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకెళ్లేందుకు అడిగిన కుటుంబం నుంచి ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు 18,00020,000 వరకు డిమాండ్ చేశారు. డబ్బుల్లేవన్న కారణం తో అంబులెన్స్ ఇవ్వకుండా అడ్డుకోవడంతో, ఆ తండ్రి తన కొడుకు మృతదేహాన్ని బైక్పై తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ ఘటనలో కొంతమంది డ్రైవర్లపై కేసులు నమోదైనా, అది తాత్కాలిక చర్యలకే పరిమితమైంది. ఇలాంటి ఘటనలు కడప జిల్లాలోనూ కొనసాగుతున్నాయి. 2021 మే 18న కడప జిల్లా అట్లూరు ప్రాంతంలో కరోనా బాధితుడి మృతదేహాన్ని తరలిస్తున్న అంబులెన్స్ డ్రైవర్, డబ్బుల విషయంలో తగాదా కారణంగా శవాన్ని రోడ్డుపై వదిలేసి వెళ్లిపోయిన ఘటన తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. ఈ ఘటన స్పష్టంగా ఒక విషయం చెబుతోంది. అదేంటంటే అంబులెన్స్ దోపిడీ కేవలం నైతిక వైఫల్యం కాదు, అది నేరం. చట్టం ఎందుకు కదలడం లేదు.ఈ వరుస ఘటనల తర్వాత 2022 ఏప్రిల్ 29న జిల్లా యంత్రాంగం అంబులెన్స్ ఛార్జీలపై ఫిక్స్డ్ రేటు కార్డ్ విధానాన్ని ప్రకటించింది. ప్రతి అంబులెన్స్లో రేటుచార్ట్ ప్రదర్శించాలి, అధిక ఛార్జీలు వసూలు చేయకూడదు అని స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. కానీ చట్టపరంగా బలమున్న ఈ ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలవుతున్నాయా అన్నదే ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఎందుకంటే ఇప్పటికీ అనేక అంబులెన్స్లలో రేటు కార్డులు కనిపించడం లేదు, బిల్లులు ఇవ్వకుండా నగదు మాత్రమే వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తూనే ఉన్నాయి.వైద్య సహాయం పొందడం జీవించే హక్కులో భాగం,న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఈ వ్యవహారం భారతీయ న్యాయ సంహిత (బెదిరింపు, మోసం), మోటార్ వెహికల్ యాక్ట్, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ యాక్ట్, రోగుల హక్కుల చార్టర్లకు నేరుగా విరుద్ధం. అత్యవసర సేవలో ధర చర్చ జరగడం అంటేనే చట్ట ఉల్లంఘన. అయినా ఈ కేసులు ఎక్కువగా చిన్న సెక్షన్లతో ముగియడం, లేదా కౌన్సె లింగ్ పేరిట వదిలేయడం వల్ల చట్టం అమలుపై అనుమానాలు ఎక్కువవుతున్నాయి. ఇక్కడ మరో కీలక అంశం అధికారుల బాధ్యత. చట్టం ప్రకారం, నేరం జరుగుతుందని తెలిసినా అడ్డుకోకపోతే, అది నిర్లక్ష్యం మాత్రమే కాదు బాధ్యతారాహిత్యం అవుతుంది. జిల్లా కలెక్టర్, పోలీస్ శాఖ, ఆర్టిఏ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అన్నీ కలిసి అంబులెన్స్ వ్యవస్థను నియంత్రించాల్సిన బాధ్యత వహించాలి. కానీ ఒక శాఖ మరొక శాఖపై బాధ్యత నెట్టేస్తుండటంతో, బాధితుడికి న్యాయం అందడం లేదు. ఈ పరిస్థితి ఇప్పుడు రాజ్యాంగ కోణంలోకి కూడా వెళ్లింది. వైద్య సహాయం పొందే హక్కు ఆర్టికల్ 21 జీవించే హక్కులో భాగం. అంబులెన్స్ దొరకపోవడం లేదా అధిక ధరల వల్ల ఆలస్యం జరగడం అంటే, ఆ వ్యక్తి జీవించే హక్కును హరించినట్టే. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణులు ఈ వ్యవహారం హైకోర్టు జోక్యం కోరే స్థాయికి చేరిందని అభిప్రాయపడుతున్నారు. ఆలస్యం నేరం, అధిక ధర హక్కుల ఉల్లం ఘన, ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం, ఆర్టికల్ 226 కింద రిట్ పిటిషన్ ద్వారా ఫిక్స్డ్ రేటు అమలు, ప్రతి అంబులెన్స్కు జిపిఎస్ మానిటరింగ్, హాస్పిటల్ - అంబులెన్స్ నెక్సస్పై విచారణ, 108 అంబులెన్స్ సేవలపై స్వతంత్ర ఆడిట్, బాధితులకు నష్టపరి హారం వంటి ఆదేశాలు కోరే అవకాశం ఉందని లీగల్ వర్గాలు చెబుతు న్నాయి. ప్రాణం మీద ఉన్నవాడు ధర చర్చ చేయలేడు. చని పోయినవాడి బంధువులు పోరాడలేరు. అలాంటి బలహీనతను ఆసరాగా చేసు కుని సాగుతున్న ఈ దోపిడీపై చట్టం ఇప్పుడైనా కదలకపోతే, ప్రతి అంబులెన్స్ ఆలస్యం ఒక నేరంగా, ప్రతి అధిక వసూలు ఒక హక్కుల ఉల్లంఘనగా నిలిచిపోతుంది.


## పెద్దకుడాల గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

**లింగాల, మేజర్ న్యూస్:** లింగాల మండలంలోని పెద్దకుడాల గ్రామంలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహించనున్నారు. ఈ శిబిరం జనవరి 02 నుంచి 08 వరకు కొనసాగనుంది.ఈ సందర్భంగా జనవరి 02న ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మాధవ అధ్యక్షతన జరిగింది. గ్రామ సర్పంచ్ పి. దేవి ముఖ్య అతిథిగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అంకాల్ రెడ్డి, మహిళా పోలీస్ ఎం. ప్రశాంతి, ముఖ్య అతిథులుగా విచ్చేశారు.ఈ సందర్భంగా జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ, ప్రత్యేక శిబిరంలో భాగంగా ఏడు రోజుల పాటు చేపట్టబోయే సేవా కార్యక్రమాల వివరాలను వివరించారు.అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మాధవ మాట్లాడుతూ, తమ కళాశాలకు చెందిన నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామస్థులతో మమేకమై వారి సమస్యలను తెలుసుకొని పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తారని ఆమె తెలిపారు. ప్రతి ఒక్కరిలో సేవాభావం ఉండాలని సూచించారు. గ్రామ సర్పంచ్ పి. దేవి ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లను అభినందిస్తూ, గ్రామంలో శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందిస్తామని ఆమె తెలిపారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అంకాల్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లా పరిషత్ పాఠశాల తరఫున ఈ ఏడు రోజుల ప్రత్యేక శిబిరానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని అయన తెలిపారు. మహిళా పోలీస్ ప్రశాంతి మాట్లాడుతూ, పెద్దకుడాల గ్రామంలో ఈ ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నందుకు కళాశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు



తెలియజేస్తూ, గ్రామస్తులు కూడా ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లకు సహకరించాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్ సభను ఉద్దేశించి ప్రసంగించారు. మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు గ్రామంలోని సమస్యలు, గ్రామస్తుల జీవన విధానంపై సర్వే నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దకుడాల గ్రామస్థులు, కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. మాధవ, ఎన్.ఎస్.ఎస్ కార్యక్రమ అధికారులు ఇంజనీర్ నజ్మా, డాక్టర్ జయమ్మ, అధ్యాపకులు శ్రీమతి అరుణ, డాక్టర్ సాయి శ్రీనివాస్, పీ.డి డాక్టర్ రాజశేఖర్, నాల్గవ సంవత్సర ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## పన్ను చెల్లించకపోతే కుళాయి కనెక్షన్ కట్



ఎర్రగుంట్ల, మేజర్‌న్యూస్: ఎర్రగుంట్ల పురపాలిక వ్యాప్తంగా ఇంటి పన్ను, కులాయి పన్ను ఇప్పటివరకు చెల్లించని మొండి బకాయి దారులను గుర్తించి వారి మంచినీటి సరఫరా కనెక్షన్లను తొలగించినట్లు మున్సిపల్ కమిషనర్ శేషఫణి తెలిపారు. శుక్రవారం పురపాలక పరిధిలోని రాణి వనం, వినాయక నగర్, ప్రకాష్ నగర్ కాలనీ లలో గత కొన్ని సంవత్సరాలుగా పురపాలిక సంఘమునకు ఇంటి పన్నులు నీటి పన్నులు చెల్లించని వారి ఇళ్లకు సంబంధించి ఆరు ఇళ్లకు నీటి కులాయి కనెక్షన్లను తొలగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురపాలిక సంఘమునకు పుర ప్రజలు పన్ను బకాయిలు వెంటనే చెల్లించి పురపాలిక అభివృద్ధికి సహకరించాలని అన్నారు. బకాయలు చెల్లించని ఎడల బకాయి దారుల పేర్లు వివరములు పట్టణంలోని బహిరంగ ప్రదేశాలలో ప్రదర్శించడమే కాకుండా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పన్నువసులపై ప్రత్యేక టీమును ఏర్పాటు చేసి రెండు సంవత్సరాల బకాయి ఉన్న ఇంటి కొళాయి కనెక్షన్ తొలగింపు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

## ఇష్టానుసారంగా పురుగుమందుల వాడకం ఆరోగ్యానికి హానికరం



చెన్నూరు మేజర్ న్యూస్:పంటల్లో ఇష్టానుసారంగా పురుగుమందులు వాడటం వృథా ఖర్చులతో పాటు రైతుల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ తెలిపారు. చెన్నూరు మండలంలోని మండల సమైక్య కార్యాలయంలో ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం అమలుపై కన్వర్జెన్సీ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ ఎన్ఎమ్ఎన్ఎఫ్ గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని విస్తృతంగా చేపట్టాలని గ్రామస్థాయి వివోలు,వివోఏలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పురుగుమందుల అధిక వినియోగం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు,ముఖ్యంగా క్యాన్సర్ వంటి ప్రమాదాలపై అవగాహన కల్పించారు.రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అనుసరించాలని సూచించారు.అలాగే ఏపీసీఎన్ఎఫ్ యూనిట్ ఇన్‌చార్జులు కే.వెంకటయ్య,కే. శ్రీనివాసులు సమావేశంలో పాల్గొని రైతులకు అవసరమైన మార్గనిర్దేశం చేశారు.ఈ సమావేశం ద్వారా ప్రకృతి వ్యవసాయంపై అవగాహన పెరిగి,రైతులు ఆరోగ్యకరమైన సాగు వైపు ముందడుగు వేయాలని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం వెంకటేశ్వర్లు,సీసీలు,మహిళా రైతులు పాల్గొన్నారు.

## లింగాల గ్రామంలో రీసర్వే ప్రారంభం



**లింగాల, మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని లింగాల గ్రామంలో రీసర్వే ప్రారంభం ప్రత్యేక పూజలతో భూముల పున'సర్వే పనులకు శ్రీకారం అధికారులు అధికారికంగా ప్రారంభించారు. రీసర్వేలో భాగంగా శుక్రవారం ఉదయం ఎమ్మార్వో కార్యాలయం సమీపంలోని పొలం వద్ద టెంకాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి సర్వే పనులకు శ్రీకారం చుట్టారు.భూముల హద్దులు, విస్తీర్ణం, రికార్డుల్లో స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తామని అధికారులు తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సర్వే పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ సర్వేయర్ రియాజ్, మండల సర్వేయర్ పార్వతమ్మ, ఆర్ఐ గంగాధర, విఆర్ఓ నారాయణ, సచివాలయ సర్వేయర్లు హర్ష, ప్రవీణ్, లావణ్య, వీఆర్ఏ రాజు, గ్రామ సర్పంచ్ పార్వతమ్మ, టీడీపీ నాయకులు తిరుపాల్ రెడ్డి, బ్రహ్మయ్యలు పాల్గొన్నారు.

# సూల్‌పల్లిలో దోమల నివారణపై విస్తృత అవగాహన కార్యక్రమం

### 'ఫ్రైడే డ్రై డే' పాటిస్తే వ్యాధుల నియంత్రణ సాధ్యం : జిల్లా మలేరియా అధికారి మనోరమ

చింతకొమ్మదిన్నె, మేజర్‌న్యూస్ : వై.ఎస్.ఆర్. కడప జిల్లా ప్రజల ఆరోగ్య పరిరక్షణ దిశగా జిల్లా ఆరోగ్య శాఖ నిరంతర చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగా గురువారం జిల్లా మలేరియా అధికారి మనోరమ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి.కె. దిన్నె వైద్యాధికారి డా. రాఘవేంద్రలతో కలిసి పిహెచ్‌సి సి.కె. దిన్నె పరిధిలోని రసూల్‌పల్లి గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు దోమల పెరుగుదల నివారణ చర్యలు, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల లక్షణాలు, నివారణ పద్ధతులు, చికిత్సపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అలాగే ఇటీవలి కాలంలో కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి లక్షణాలు, ప్రమాదాలు, సకాలంలో చికిత్స పొందాల్సిన అవసరంపై ప్రత్యేకంగా వివరించారు. ఈ సందర్భంగా 'ఫ్రైడే డ్రై డే (ఖీతీఱఝుఎ ఐతీఎ ఖుఎ)' కార్యక్రమ ప్రాధాన్యతను జిల్లా మలేరియా అధికారి మనోరమ వివరించారు. ప్రతి శుక్రవారం ఇళ్లలో, పరిసరాల్లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను ఖాళీ చేసి శుభ్రం చేయడం ద్వారా దోమల ఉత్పత్తిని అరికట్టవచ్చని తెలిపారు. నీటి ట్యాంకులు, కుండీలు, డబ్బాలు, పనికిరాని టైర్లు, కొబ్బరి చిప్పలు తదితరాల్లో నీరు నిల్వ ఉండకుండా తరచూ శుభ్రపరిస్తే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులను నియంత్రించవచ్చని పేర్కొన్నారు. డా. రాఘవేంద్ర మాట్లాడుతూ జ్వరం, తలనొప్పి, కండరాల నొప్పులు, వాంతులు, శరీరంపై దద్దుర్లు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపించిన వెంటనే స్వయంగా మందులు వాడకుండా ప్రభుత్వ గుర్తింపు పొందిన అర్హత గల వైద్యుల వద్ద చికిత్స




పొందాలని సూచించారు. అనధికారిక వైద్యుల వద్ద అశాస్త్రీయ చికిత్సలు ప్రాణాపాయానికి దారితీయవచ్చని హెచ్చరించారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అవసరమైన పరీక్షలు, చికిత్సలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి కార్యాలయం నుంచి మలేరియా సబ్ యూనిట్ అధికారులు శివశంకర్ రెడ్డి, మురళీధర్, స్థానిక ఆరోగ్య పర్యవేక్షకులు జనార్దన్, ఆరోగ్య సహాయకులు బ్రహ్మయ్య, రసూల్‌పల్లి సమాజ ఆరోగ్య అధికారి గణపతి, ఆరోగ్య సహాయకులు శారద, మల్లేశ్వరి, ఇతర ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి చేతుల మీదుగా రైతులకు నూతన పాసు బుక్కుల పంపిణీ



**లింగాల, మేజర్‌న్యూస్:** లింగాల మండలంలోని సో స్త్రీం గ్రామంలో రైతులకు నూతన పాసు బుక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగభద్ర హెచ్ఎల్‌సీ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రైతులకు కొత్త పాసు బుక్కులను అందజేశారు.రీసర్వే అనంతరం భూముల వివరాల్లో స్పష్టత తీసుకురావడం లక్ష్యంగా పాత పాసు బుక్కులను మార్చి నూతన పాసు బుక్కులను రైతులందరికీ అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ ప్రక్రియ ద్వారా రైతులకు తమ భూముల వివరాలపై స్పష్టత ఏర్పడి, భవిష్యత్తులో రుణాలు, ప్రభుత్వ పథకాలు పొందడంలో సౌలభ్యం కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో లింగాల సొసైటీ చైర్మన్ నవీన్ కుమార్ రెడ్డి, టీడీపీ ఇంచార్జ్ విశ్వనాథ రెడ్డి, టీడీపీ నాయకులు ఓబుల్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి



**లింగాల మేజర్‌న్యూస్ :** లింగాల మండలంలోని బోనాల గ్రామంలో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న క్యాపిటల్ షెడ్ పనులకు భూమి పూజ నిర్వహించారు.పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, సూచనల మేరకు తుంగభద్ర ప్రాజెక్ట్ హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి, ఈ అభివృద్ధి పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా జోగిరెడ్డి, మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నిలిచిపోయిన అభివృద్ధి పనులను తిరిగి ప్రారంభించామని తెలిపారు. రాష్ట్రంలోని పల్లెలు ప్రగతి బాటలో ముందుకు సాగుతున్నాయని అన్నారు.బీటెక్ రవి, సహకారంతో పులివెందుల నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో లింగాల టీడీపీ అధ్యక్షుడు విశ్వనాథ రెడ్డి, సింగిల్ విండో సొసైటీ అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, గ్రామ అధ్యక్షుడు, మండల అభివృద్ధి అధికారి ఎంపీడీఓ,శ్రీనివాస్ రెడ్డి, ఉపాధి హామీ ఏపీఓ గంగరాజు,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల పట్టణంలోని ముద్దనూరు రోడ్డు పార్నపల్లి రోడ్డు పాత ప్రభుత్వ ఆసుపత్రి సమీప ప్రాంతాలలో ట్రాఫిక్ ఎస్ఐ విష్ణు నారాయణ వాహనాల తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన వాహనాలను తనిఖీ చేస్తూ వాహనాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వాహనాదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన రికార్డులను తమ వద్ద ఉంచుకోవాలన్నారు. వాహనాల సమాచార రికార్డులు లేకపోతే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందన్నారు. అలాగే వాహనాల్లో దూర ప్రాంతాలు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రికార్డులతో పాటు హెల్మెట్లు ధరించాలన్నారు. అలాగే పోలీసులు చెప్పే సలహాలు సూచనలు పాటించి రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు కార్యక్రమంలో కానిస్టేబుల్ శ్రీనివాసులు శీను వీర మోహన్ తదితరులు పాల్గొన్నారు


## బీసిల రక్షణకు ప్రత్యేక చట్టాలు హర్షణీయమం

### జిల్లా అధ్యక్షులు నూకల పెంచలయ్య




కడప టౌన్, మేజర్‌న్యూస్: తమ బడుగు బలహీన వర్గాలైన బీసీల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వం చట్టాలు చేయడం హర్షణీయమని చేతివృత్తుల ఐక్య వేదిక పార్టీ జిల్లా అధ్యక్షుడు నూకల పెంచలయ్య అన్నారు. శుక్రవారం కొత్త కలెక్టరేట్ ఎదురుగా ఉన్న ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలపై దాడులకు పాల్పడితే ఆరు నెలల నుంచి ఐదేళ్ళ వరకు ముందుస్తు బెయిల్ రాదని, రెండు నెలల్లోనే కేసుల పరిష్కారం, విచారణకు ప్రత్యేక న్యాయ స్థానాలు బీసీ రక్షణ చట్టం ముసాయిదా బిల్లును రూపకల్పన చేయడం అభినంద నీయమన్నారు. బీసీల పై అట్రాసిటీ కేసుల విచారణకు ప్రతి జిల్లాలో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేసేలా ముసాయిదా చట్టంలో పేర్కొన్నారని తెలిపారు.అవసరం అయితే సెషన్స్ కోర్టును ప్రత్యేక న్యాయస్థానంగా నియమించ నున్నారని తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమా వేశంలో కమలాపురం అధ్యక్షుడు ఎస్ వి రమణ, గున్నా జయరా ములు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్షరాస్యత సాంకేతికతపై అవగాహన



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** రాయచోటి సహకార బ్రాంచ్ మేనేజర్ గంగాధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కళాజాత సభ్యులు వీరభద్రయ్య అక్షరాస్యత సాంకేతికతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం దేవపట్ల, సంబేపల్లి, మట్లి, పెద్దవీడు, సొసైటీలలో నిర్వహించారు. గ్రామాలలో తెలుగు ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ వారు ఆర్థిక అక్షరాస్యత సాంకేతికతలపై అవగాహనలో భాగంగా డిజిటల్ లావాదేవీలు, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన ,సురక్ష భీమా యోజన ,అటల్ పెన్షన్ యోజన, డిసిసి బ్యాంకులో డిపాజిట్స్, రూపే కార్డుల వాడకం వలన ఉపయోగాలు మొదలైన అంశాలపై గ్రందె వాండ్లపల్లి, రెడ్డివారిపల్లి, నేలవాండ్లపల్లె, మట్లి ఎల్లంపల్లి, గ్రామాలలో కళాజాత నిర్వహించారు. ఈ ప్రదర్శనలు ఈనెల 5వ తేదీ వరకు జరుగుతాయి. ఈ కార్యక్రమానికి కళాజాత సభ్యులు వై వీరభద్రయ్య, హర్షవర్ధన్లు సొసైటీ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే, కలెక్టరుని కలిసిన ఎమ్మార్పీఎస్ నాయకులు

### జిల్లా అధ్యక్షుడు రవీంద్ర మాదిగ ఆధ్వర్యంలో ఘనసన్మానం



మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ : నూతన సంవత్సరం - 2026ని పురస్కరించుకొని మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్లను ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు వై.రవీంద్ర (రవి) మాదిగ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి దుశ్శాలువలతో ఘనంగా సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందరేగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలన్నారు.డైనమిక్ ఎమ్మెల్యే షాజహాన్ బాషా సారథ్యంలో,సమర్ధవంతమైన కలెక్టర్ నిశాంత్ కుమార్ పాలనలో జిల్లా అభివృద్ధి పథంలో పయనిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రూరల్ ఇంచార్జి శ్రీరాములు మాదిగ,ఎమ్మెస్పీ నాయకులు పట్టుగూళ్ల రమణ,నాగ,నరసింహులు,లక్ష్మీపతి,ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు కొండప్ప మాదిగ,శ్రీనివాసులు,రూరల్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు,వెంకటేష్ మాదిగ,శేఖర,విజయ్,రమణ,రాకేష్,ప్రవీణ్,శివ,రాజేంద్ర,దిలీప్,లవకుమార్ మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మునక్కాయల పల్లె శివయ్యను దర్శించుకున్న చమర్తి




**రాజంపేట మేజర్‌న్యూస్:** రాజంపేట మండలం,మునక్కాయలపల్లె గ్రామంలో పర్యటిస్తూ నూతన గ్రామ శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు లో భాగంగా గ్రామస్తులు ఆహ్వానం మేరకు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు పాల్గొన్నారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను జగన్మోహన్ రాజుకు అందజేశారు. అంతకుముందు గ్రామస్తులు మరియు ఆలయ నిర్వాహకులు చమర్తి జగన్ మోహన్ రాజు ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నేతలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో సుకుమార్ బాబు పుట్టినరోజు వేడుకలు

### - పలు సేవా కార్యక్రమాలతో పాటు అన్నదానం - ఆలయాలు,చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు

**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పీ,ప్రగతి దాత స్వఛరేద సేవా సంస్థ వ్యవస్థాపకులు, వాల్మీకి ముద్దుబిడ్డ కనమకుంట సుకుమార్ బాబు పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, మిత్రుల,శ్రేయోభిలాషుల సమక్షంలో కన్నుల పండుగలా జరిగాయి.పుంగనూరు పట్టణంలో పలు ప్రదేశాలలో కేక్ కటింగ్ చేసి,శాలువాలతో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.అదేవిధంగా ఆలయాలు,చర్చిలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ వేడుకలకు తెలుగుదేశం సీనియర్ నాయకులు సీవీ రెడ్డి,పోలీస్ గిరి,షమీపతి యాదవ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మరియు ఆర్యవైశ్య నాయకుడు ఏ.రవి కుమార్ హాజరయ్యారు.అదేవిధంగా 24వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు అఫ్రోజ్,హనీఫ్,నానిలు పాల్గొన్నారు.ఈ సందరేగా పలువురు మాట్లాడుతూ కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో విజిలెన్స్ డీఎస్పీగా విధులు నిర్వహించారన్నారు.అదేసూర్తితో తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ ప్రగతిదాత స్వఛరేద సేవా సంస్థను ఏర్పాటు చేసి సమాజ సేవకు పునరంకితమవుతున్నారని కొనియాడారు.విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషిచేస్తున్నారని ప్రశంసించారు.నిరంతరం ప్రజాశ్రేయస్సుకై పనిచేస్తున్న సుకుమార్ బాబు ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో




జరుపుకోవాలని,భవిష్యత్తులో రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అనంతరం సుకుమార్ బాబు మాట్లాడుతూ తనపై అభిమానంతో పుట్టినరోజు వేడుకలకు హాజరై శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.నూతన సంవత్సరం రోజునే తన పుట్టినరోజు జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు.కొత్త ఏడాది -2026లో కూటమి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.అందరి ఆదరాభిమానాలు మున్ముందు ఇలానే తనపై ఇలాగే కొనసాగాలని కోరుకున్నారు.

# డిప్లొమా సెమిస్టర్ పరీక్షల ఫలితాల్లో ఎం.జే.ఆర్ విద్యార్థుల అత్యుత్తమ ప్రతిభ

**పీలేరు మేజర్‌న్యూస్ :** స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ వారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డిప్లొమా సెమిస్టర్ పరీక్షల ఫలితాల్లో స్థానిక ఎం.జే.ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో డిప్లొమా కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి సంస్థకు గర్వకారణంగా నిలిచారు. ఈ ఫలితాలలో డిప్లొమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సి.భావన వెయ్యి మార్కులకు గాను 997 మార్కులు సాధించి అదుతేమైన ప్రతిభ కనబరిచింది. అదేవిధంగా డిప్లొమా కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన కె. మానస 900 మార్కులకు గాను 874 మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభను చాటుకున్నారు. అలాగే రెండవ సంవత్సరం డిప్లొమా ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగంలో చదువుతున్న వై.చరణ్ కుమార్ వెయ్యి మార్కులకు గాను 981 మార్కులు సాధించి విశిష్ట ప్రతిభ కనబరిచినట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది. అంతేకాకుండా ఎం.జే.ఆర్ కళాశాలకు చెందిన పలువురు విద్యార్థులు 95 శాతం పైచిలుకు మార్కులు సాధించి ఉత్తీరు?లైనట్లు పేర్కొన్నారు. ఈ సందరేగా ప్రతిభ సాధించిన విద్యార్థులను ఎం.జే.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎం.పి. అవినాష్ కుమార్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ కె.వి.ఎన్.వి. నరసింహారావు, డిప్లొమా ఇంచార్జ్ కె.నరేష్, వివిధ విభాగాల



C.BHAVANA
23442-EC-027



K. MANASA
23442-CM-034



CHARAN KUM
24442-EC-124

అధిపతులు మరియు అధ్యాపక బృందం అభినందించారు. విద్యార్థుల విజయం వెనుక సమర్థవంతమైన బోధనా విధానాలు, అనుభవజ్ఞులైన అధ్యాపకుల నిరంతర మార్గనిర్దేశం మరియు విద్యార్థుల కష్టపడి చదివే స్వభావమే ప్రధాన కారణమని వారు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఇలాంటి అత్యుత్తమ ఫలితాలు సాధించి సంస్థ ప్రతిష్టను మరింత పెంపొందించాలని ఆకాంక్షించారు.

# ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్‌తో హిట్ పాలన

### సయ్యద్ మెహతాజ్ బేగం, టిడిపి రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి


**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరిగి అభివృద్ధి దిశగా పరుగులు తీస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రతి వర్గానికి న్యాయం, ప్రతి కుటుంబానికి భరోసా అనే నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు.సూపర్ సిక్స్ పథకాల ద్వారా ప్రజలకు నిజమైన సుపరిపాలన అర్థమవుతోంది. తల్లికి వందనం ద్వారా 10,090 కోట్లను 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం ఒక చారిత్రక నిర?యం. మహిళల గౌరవం, బిడ్డల భవిష్యత్తే లక్ష్యంగా ఈ పథకం నిలుస్తోంది.ఆగస్ట్ 15 నుంచి ప్రారంభమైన స్త్రీ శక్తి ఉచిత బస్సు ప్రయాణ పథకం మహిళలకు కొత్త స్వేఛనిచ్చింది. ఇప్పటికే 3.25 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి కావడం ఈ పథకం ప్రజల్లో ఎంత ఆదరణ పొందిందో తెలియజేస్తోంది. దివ్యాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం, ఎక్కడైనా పెన్షన్ తీసుకునే అవకాశం ప్రభుత్వం యొక్క మానవీయతకు నిదర్శనం.అన్నదాత సుఖీభవ కింద 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు జమ అయ్యాయి. ధాన్యం సేకరణలో రికార్డులు సృష్టిస్తూ, 24 గంటల్లో రైతు ఖాతాలో డబ్బులు జమ చేయడం చంద్రబాబు పాలన ప్రత్యేకత.దీపం 2 పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఇప్పటివరకు దాదాపు 2



కోట్ల సిలిండర్ల పంపిణీ జరిగి పేదింటి వంటింట్లో వెలుగులు నింపింది.ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇప్పటివరకు 50 వేల కోట్లకు పైగా పంపిణీ అవ్వడం రాష్ట్ర చరిత్రలోనే ఒక మైలురాయని చెప్పవచ్చు అని మైనార్టీ నాయకురాలు సయ్యద్ మెహతాజ్ బేగం అన్నారు.

# నందలూరు నూతన సింగల్ విండో అధ్యక్షులు ప్రవీణ్‌కు సన్మానం

**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** నందలూరు మండలం నూతన సింగల్ విండో అధ్యక్షులుగా శుక్రవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేస్తున్న పసుపులేటి ప్రవీణ్ కు సిద్ధవటం మండలం తెలుగుదేశం నాయకులు సాలవాలతో , పుష్పగుచ్ఛం అందించి, స్వీట్లు పంచి ఘనంగా సన్మానించారు వారు మాట్లాడుతూ పసుపులేటి ప్రవీణ్ మరెన్నో ఉన్నతమైన పదవులు అందుకోవాలని పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి పదవి అందించడం సంతోషంగా ఉందని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, సిద్ధవటం మండలం సింగల్ విండో అధ్యక్షులు దారపునేని దశరథ రామానాయుడు, సిద్ధవటం మండలం తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి, పెద్దపల్లి గ్రామపంచాయతీ



సర్పంచ్ ప్రతినిధి తుర్ర ప్రతాప్ నాయుడు, రాజంపేట నియోజకవర్గ మహిళ లీడర్, కోటపాటి సుబ్బమ్మ, మాధవరం మురళి రాయల్, తదితరులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ

## గ్రామ సభలో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి. రవీంద్రారెడ్డి



**కాశి నాయన మేజర్‌న్యూస్ :** కాశి నాయన మండలంలోని రంపాడు పంచాయతీలోని ఓబులాపురం వద్ద ఉన్న సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి 392 పట్టాదారు పాస్ పుస్తకాలను తాసిల్దార్ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి.రవీంద్రారెడ్డి చేతుల మీదుగా పట్టాదారు పాస్ పుస్తకాలను రైతులకు అందించారు. ఈ సందరరేగా గ్రామ సభలో వైస్ చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీసర్వే లో భాగంగా గతంలో ఇచ్చిన పట్టాదారు పాస్ పుస్తకం తిరిగి వెనక్కి తీసుకొని వాటి స్థానంలో నూతన పాస్ పుస్తకాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఆయన తెలిపారు. ఈ రంపాడు పంచాయితీలో మొత్తం 442 ఖాతాలు ఉండగా అందులో 392 మందికి పాస్ పుస్తకాలు వచ్చాయని మిగిలిన 50 పుస్తకాలు ప్రభుత్వ భూములకు సంబంధించినదని వారు తెలిపారు. ఏదేమైనప్పటికీ భూ అక్రమ దారులకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద వేటు వేసిందని ఆయన ఈ సందరరేగా తెలిపారు. పంపిణీ చేస్తున్న పాస్ పుస్తకాలకు బయోమెట్రిక్ తప్పనిసరి అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వి. వెంకటసుబ్బయ్య. రెవిన్యూ ఇన్స్పెక్టర్, అమర్నాథ్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, వీఆర్వో సుబ్బరాయుడు, రీ సర్వే డి.టి. పి. రవి సచివాలయ సర్వేర్, నారాయణ, మరియు టిడిపి పంచాయతీ నాయకులు, నీలం. వెంకటేశ్వర్లు. తెలుగుదేశం పార్టీ మండల నాయకులు పోలిరెడ్డి. ఓబులాపురం టిడిపి మహిళా సమన్వయకర్త ధనలక్ష్మి, కొండ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ



పులివెందుల మేజర్ న్యూస్: పులివెందుల మండలంలోని రాగిమానుపల్లె గ్రామంలో ఈరోజు రైతులకు కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి ,పులివెందుల మండల వైస్ ఎంపిపి,ఆర్. తుమ్మలపల్లె ఎంపీటీసీ విశ్వనాథ రెడ్డి పాల్గొని, రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలను స్వయంగా అందజేశారు. ఈ సందరరేగా లతా రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల భూములకు భద్రత కల్పించేలా విప్లవాత్మక నిర?యాలు తీసుకున్నారని కొనియాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రైతుల భూములను లాక్కునే విధంగా ఉన్న వివాదాస్పద 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను సీఎం చంద్రబాబు నాయుడు రద్దు చేసి రైతులకు కొండంత అండగా నిలిచారని తెలిపారు. గతంలో పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ మోహన్ రెడ్డి ఫోటోలను ముద్రించి రైతులను ఆందోళనకు గురి చేశారని, ప్రభుత్వ అధికారిక పత్రాలపై రాజకీయ నాయకుల ఫోటోలు వేయడం ద్వారా రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని ఆమె విమర్శించారు. నేడు సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో కూటమి ప్రభుత్వం ఎటువంటి రాజకీయ ప్రచారాలు లేకుండా, అత్యంత పారదర్శకంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామని, ఇది నిజమైన రైతు రాజ్యమని ఆమె పేర్కొన్నారు. రైతుల భూములకు పూర్తి రక్షణ కల్పించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మారెడ్డి లతా రెడ్డి ఈ సందరరేగా స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీడీపీ లీగల్ సెల్ గజేంద్రనాథ్ రెడ్డి, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సీసీ కెమెరాల ఏర్పాటుకు లక్ష విరాళం



కడప రూరల్ మేజర్‌న్యూస్: నగరంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు కెమెరాల కంపెనీ పేరు మీద రూ, 1,00,000 చెక్కును భారత రత్న మహిళా మండలి అధ్యక్షురాలు ముల్లె సరస్వతి శుక్రవారం టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డిని ఆయన నివాసంలో కలిసి అందించారు. నగర అభివ ృద్ధిలో, భద్రతలో తాము కూడా భాగ్యస్వాములవుతామని ముందుకు వచ్చిన ఆమెను శ్రీనివాసరెడ్డి అభినందించారు.

# ఘనంగా కళాశాల ఫ్రెషర్స్ డే సర్పంచ్‌కు సన్మానం



పెండ్లిమర్రి మేజర్ న్యూస్ : మండలంలోని ఆదర్శ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం కళాశాల ఫ్రెషర్స్ డే ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీ ఐ.యల్. యన్ చంద్రశేఖర్ రావు గారు అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులకు, కళాశాలకు గొప్ప పేరు ప్రతిష్టలను తీసుకురావాలని, లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నూతన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన ఈ స్వాగత కార్యక్రమానికి చెర్లోపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీ గంగిరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి చదువే విజయానికి దగ్గరి దారని, కాబట్టి ప్రతి ఒక్క విద్యార్థి చదువును తపస్సులా భావించాలని పేర్కొన్నారు. ఈ సందరరేగా ద్వితీయ మరియు త ృతీయ సంవత్సర విద్యార్థులు నూతన విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ పి.చెంగ్రాయుడు , శ్రీమతి సి. వరలక్ష్మీదేవి, శ్రీ డా. పి. హరిప్రసాద్ డా. యు.రమ్యజ్యోతి, శ్రీ ఎస్. ప్రసన్న కుమార్ శ్రీమతి ఈ. నిఖిల ప్రియ, శ్రీ ఎన్. రామకృష్ణ ,శ్రీ బి. యస్. మురళీమోహన్ మరియు అధ్యాపక అధ్యాపకేతర బ ృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు సమగ్ర అభివృద్ధికి కృషి

## సిసి రోడ్డు భూమి పూజలో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** ప్రొద్దుటూరు సమగ్ర అభివృద్ధికి క ృషి చేస్తానని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని రాజేశ్వరి కాలనీలో వికసిత్ భారత్ – జి రామ్ జి నిధులు 1 కోటి రూపాయల వ్యయంతో సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రాఘవ రెడ్డి, నాగరాజు, ఎంపిడివొ సూర్యనారాయణ రెడ్డి, కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్, నాయకులు బసిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, బసిరెడ్డి వీరకుమార్ రెడ్డి, శివాలయం చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మారుతి ప్రసాద్ రెడ్డి, కాకిరేణి పల్లె లక్ష్మీనారాయణ రెడ్డి, కాకిరేణి పల్లె గురివి రెడ్డి, పంచాయతీ రాజ్ డిఈ లక్ష్మీనారాయణ రెడ్డి, ఏఈ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన భవన నిర్మాణం కోరకు కడియాల లక్ష్మీనారాయణ 20 వేలు విరాళం




పులివెందుల మేజర్‌న్యూస్: పులివెందుల పట్టణం లోని జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల రోడ్ మార్గంలో స్నేహిత అమ ృత హస్తం సేవాసమితి నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం కొరకు పట్టణానికి చెందిన కడియాల లక్ష్మీనారాయణ 20 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని శుక్రవారం సేవాసమితి అధ్యక్షులు రాజు కి అందజేశారు. ఈ సందర్భంగా కడియాల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలు గా స్నేహిత అమ ృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ఆధ్వర్యంలో ప్రక ృతి విపత్తు లు, కోవిడ్ లాంటి సేవలు మరువలేనివి అంతేకాకుండా విద్య, వైద్య రంగాలతో పాటు అన్ని సామాజిక సేవలు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు మరింత విస్త ృతి కొరకు భవన సముదాయం ఎంతైనా అవసరం ఉంది. సామాజిక సేవలో భాగంగా నావంతు బాధ్యత గా ఈ విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తమ సంస్థ తరపున నిర్మిస్తున్న నూతన భవన సముదాయ నిర్మాణం లో భాగస్వాములైన కడియాల లక్ష్మీనారాయణ కి స్నేహిత అమ ృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరపురంలో రెవిన్యూ గ్రామసభ ప్రారంభం

## రీ సర్వే పూర్తయిన రైతులకు కొత్త పట్టా పాస్‌బుక్కుల పంపిణీ

## తహసీల్దార్ శ్రీవాణి..



**వల్లూరు మేజర్ న్యూస్ :** వల్లూరు మండల పరిధిలోని వెంకటేశ్వరపురం గ్రామంలో శుక్రవారం రెవిన్యూ గ్రామసభను తహసీల్దార్ శ్రీవాణి ఆధ్వర్యంలో నిర్వహించారు, రీ సర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాత పట్టా పాస్‌బుక్కులు తీసుకుని రాజముద్రతో కొత్త పట్టా పాస్‌బుక్కులు అందజేసే కార్యక్రమానికి ఈ గ్రామసభ ద్వారా శ్రీకారం చుట్టారు, ఈ సందరరేగా తహసీల్దార్ శ్రీవాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్దుతూ, రైతులకు సరైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, ఈ గ్రామసభల ద్వారా రైతుల భూ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు, పాత పట్టా పాస్‌బుక్కులు సమర్పించిన రైతులకు నూతన పట్టా పాస్‌బుక్కులు అందజేయడం ద్వారా భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని, భవిష్యత్తులో భూ లావాదేవీలలో ఇబ్బందులు ఉండవని వివరించారు, రైతుల హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలు చేపడుతోందని తెలిపారు, గ్రామసభలో రైతులు తమ భూ సమస్యలు, సర్వేలో ఎదురైన ఇబ్బందులను అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు, అలాగే నేడు శనివారం ఉదయం నుంచి కుమారునపల్లి గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని అక్కడ కూడా రీ సర్వే మొదటి దశ పూర్తయిన రైతుల దగ్గర నుంచి పాత పట్టా పాసుబుక్కు తీసుకొని కొత్త పట్టా పాసుబుక్కు ఇవ్వడం జరుగుతుందని రైతులు పాల్గొన సద్వినియోగం చేసుకోవాలన్నారు, ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు సొసైటీ చైర్మన్ లేబాక నాగేశ్వర్ రెడ్డి, రీ సర్వే డిటి పార్వతి, మండల సర్వే సుబ్బన్న, టిడిపి నాయకుడు రామ సుబ్బారెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, వీఆర్వో అనంతరాజు, గ్రామ సర్వేరు మహేశ్వర్ రెడ్డి, నరసింహ రైతులు తదితరులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం రైతులకు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు..

## శ్రీశైలం చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడును అభినందనలు తెలిపిన- సినీ నటుడు హీరో సుమన్



**రాజంపేట మేజర్‌న్యూస్:** తిరుమల స్వామి వారి దర్శనం కు శుక్రవారం సినీ నటుడు సుమన్ విచ్చేసిన సందరరేగా శ్రీశైలం దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు సినీ నటుడు సుమన్ ని మర్యాదపూర్వకంగా కలిసి స్వామివారి వస్త్రము ప్రసాదము అందజేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ శ్రీశైల క్షేత్రంలో చెంచు గిరిజనులకు స్వామివారి ఉచిత స్పర్శ దర్శనం కల్పించడం ఒక చారిత్రక నిర్ణయం అని వారు అన్నారు అందుకు పోతు గుంట రమేష్ నాయుడు కి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ప్రతి ఒక్కరు కూడా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవాలని హిందూ ధర్మం సనాతన ధర్మం పట్ల కట్టుబడి ఉండి ఆచరించాలని తెలిపారు.

## తిరుపతి జిల్లా పేరు పెట్టేందుకు ఆ శాఖకు సమయం లేదు




**చిట్వేలి మేజర్‌న్యూస్ :** అన్ని ప్రభుత్వ కార్యాలయాలపై తిరుపతి జిల్లా, అని పేరు మార్పిడి పనులు ఆయా శాఖల అధికారులు నిమగ్నమయ్యారు. రైల్వే కోడూరు, నియోజకవర్గాన్ని తిరుపతి జిల్లాలో మారుస్తూ ఏపీ క్యాబినెట్ తీసుకున్న నిర?యానికి ఆమోదం పలకడంతో నియోజకవర్గం లోని ప్రభుత్వ కార్యాలయాలలో ఆ భవనాలపై తిరుపతి జిల్లా గా పేరు మార్చాలని ఇప్పటికే సంకేతాలు వచ్చినా అన్ని శాఖల వారు చకచక కార్యాలయాలపై పేరు మార్పు పనుల్లో పడ్డారు. ఇవన్నీ నాకెందుకు అనుకున్న విద్యుత్ శాఖకు సంబంధించిన అధికారి మండల వ్యాప్తంగా ఉన్న సబ్స్టేషన్ల బొర్డ్లపై ఎక్కడ గాని తిరుపతి జిల్లా అన్న నామకరణ కనపడడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. సరే అది ఏమన్నా ప్రజల ఆరోపణ ఏమో అనుకుంటే ఆయా సబ్ స్టేషన్ల వద్దకు వెళ్లి చూస్తే వట్టి చిట్వేలి, అని కనపడుతుందని చూసినవారు అంటున్నారు. ఇప్పటికే ఆ శాఖలో ఆ అధికారుల నిర్లక్ష్యం వలన విద్యుత్ శాఖలో సమస్యలు పేరుకుపోయిన విషయం అందరికీ తెలిసిందే. తిరుపతి జిల్లాకు శాఖలు మారడం ద్వారా ఇక ఈ అధికారుల ఆట సాగదులే అని విద్యుత్ వినియోగదారులే అంటున్నారు. మండలంలో ఉన్న ఆ శాఖకు సంబంధించిన ఇద్దరు సార్లు ఒకసారి సీటు అసలు ఎక్కడనో ఇంతవరకు ఎవరికీ తెలియదు. ఇటు మధ్యకాలంలో ఆ శాఖకు సంబంధించిన పెద్దసారు కూడా చిట్వేలి లో నీ సీట్ ఎక్కడ అని అడిగినట్లు సమాచారం. ఇకనైనా ఆ ఇద్దరు సార్లు ప్రజలకు సేవలు అందించాలని ఉన్నత స్థాయి అధికారుల సొరవ చూపాలని చిట్వేలి మండల ప్రజలు కోరుతున్నారు.

## దప్పేపల్లి మాజీ సర్పంచ్ మద్దుల రెడ్డెమ్మ మృతి

### నివాలి అర్పించిన లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే ఆర్. రమేష్ కుమార్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి, మేజర్‌న్యూస్:** లక్కిరెడ్డిపల్లి మండలంలోని దప్పేపల్లి గ్రామం వీరారెడ్డిగారిపల్లి చెందిన మాజీ సర్పంచ్ మద్దుల రెడ్డెమ్మ (80) అనారోగ్యంతో శుక్రవారం తెల్లవారుజామున మ ృతి చెందారు. గ్రామస్థుల ద్వారా విషయం తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లి మాజీ ఎమ్మెల్యే హిందూపురం వైఎస్ఆర్సిపి పార్లమెంట్ పరిశీలకులు ఆర్. రమేష్ కుమార్ రెడ్డి మ ృతురాలి రెడ్డెమ్మ భౌతికకాయం వద్ద ఘన నివాళి అర్పించారు. మ ృతురాలు మాజీ సర్పంచ్ రెడ్డెమ్మ గ్రామాభివ ృద్ధికి చేసిన క ృషిని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాలడి ప్రభాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు నెర్సుపల్లి ఎర్రంరెడ్డి , కాలడి వినయ్ కుమార్ రెడ్డి గ్రామ నాయకులు రవిరెడ్డి, నాగిరెడ్డి,సర్పంచ్ కేశవయ్య, బి సి నాయకులు బాబు స్టూడియో విజయభాస్కర్, దేవరాజు మల్లికార్జున తదితరులు నివాళి అర్పించారు .

## టిటిడి ఈవో అనిల్ సింఘాల్‌ని కలిసిన- శ్రీశైలం చైర్మన్



రాజంపేట మేజర్ న్యూస్: తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనం లో శుక్రవారం టీటీడీ ఈవో అనిల్ సింఘాల్ ని శ్రీశైలం చైర్మన్ పోతు గుంట రమేష్ నాయుడు కలిసి మర్యాదపూర్వకంగా స్వామివారి వస్త్రము ప్రసాదము విభూది కుంకుమ అందజేశారు అలాగే ఆయన మాట్లాడుతూ గత పాలకమండలిలో తీర్మానం చేసిన వినతి పత్రాన్ని మరియు దోర్నాల వద్ద టీటీడీ వారు నిర్మించబోవు కాటేజ్ గురించి రెండు వినతి పత్రాలను వారికి ఇవ్వడం జరిగింది అని అన్నారు. గత పాలకమండలిలో శ్రీశైలంలో ఉన్న టిటిడి పాత గెస్ట్ హౌస్ స్థానంలో ఒక మ్యూజియం మరియు వేదిక లైబ్రరీ పైన వసతిగ ృహం నిర్మించుట కొరకు 9 కోట్ల 80 లక్షలు అంచనాలతో తయారుచేసిన బోర్డు తీర్మానించిన వినతి పత్రాన్ని ఒకటి ఇవ్వగా అలాగే గతంలో దోర్నాల వద్ద ఒక వసతి గ ృహాన్ని 25 కోట్లతో నిర్మించాలని పనులకు సంబంధించి టిటిడి ఇంజనీర్లు శ్రీశైలం దేవస్థానం ఇంజనీర్లు కలిసి పూర్తిస్థాయి నివేదిక తయారు చేసిన సందరరేగా ఆ విజ్ఞాపన పత్రాన్ని కూడా ఒకటి అందజేసి జనవరి నెలలో జరగబోవు టీటీడీ బోర్డు సమావేశంలో ఆమోదించాలని టిటిడి ఈవో ద ృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని అన్నారు ఇందులో భాగంగా ఈవో సానుకూలంగా స్పందించి ఖచ్చితంగా రెండు చోట్ల టీటీడీ పనులు ప్రారంభిస్తుందని వారు తెలపడం జరిగింది శ్రీశైలం చైర్మన్ తెలియజేశారు టిటిడి ఈవో కి ప్రత్యేక క ృతజ్ఞతలు శ్రీశైలం దేవస్థానం తరపున తెలుపుతున్నాను అని చైర్మన్ అన్నారు. ఇందులో భాగంగా 34.8 కోట్ల రూపాయలు విధులు విలువ చేసి ప్రతిపాదనలతో కూడిన రెండు వినతి పత్రాలు అందజేయడం జరిగింది శ్రీశైలం చైర్మన్ రమేష్ నాయుడు తెలియజేశారు


## టి.కమ్మపల్లె లో కరెంటోళ్ళ జనబాట కార్యక్రమం



పుల్లంపేట,మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కరంటోళ్ళ జనబాట కార్యక్రమంలో భాగంగా పుల్లంపేట మండలం టి.కమ్మపల్లి పంచాయితీలో విద్యుత్ శాఖఏ.డి. ఈ మురళీధర్ రెడ్డి, ఏ.ఈ పత్తిపాటి కుమార్, మరియు పుల్లంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో కరంటోళ్ళ జనాబాట కార్యక్రమం ప్రారంభించి,ఇంటింటికి తిరిగి గ ృహ విద్యుత్ వినియోగదారులకు,మరియు వ్యవసాయ రైతులకు ఉన్న సమస్యలు తెలుసుకుని, వినియోగదారుల వివరాలు సేకరించి ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు వాలిఉన్నా, విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉండి ప్రమాదం ఉన్నచోట అంచనా వేసి వీలైనంత త్వరలో మీకు సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఏ డి ఈ మాట్లాడుతూ రైతులతో మమేకమై మీకున్న సమస్యలను మీ ఇంటికి వచ్చి తెలుసుకొని పరిష్కారం చేస్తామని తెలియజేశారు. మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ పుల్లంపేటలో విద్యుత్తు ఏ.ఈ కుమార్ రైతులకు మంచి సేవలు అందిస్తున్నారని ఏ ఒక్క రైతు డైరెక్ట్ గా ఆఫీస్ కు వెళ్లిన,లేదా ఫోన్ చేసినా,వెంటనే స్పందించి రైతులకు వీలైనంత తొందరగా సమస్యలను పరిష్కరించి ప్రభుత్వానికి మంచి పేరు తెస్తున్నారని ఏ.డి.ఈ మురళీధర్ రెడ్డికి వివరించారు.ఈ కార్యక్రమంలో లైన్ మెన్ చైతన్య,ముమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు,సుబ్బన్న,శివయ్య, బుజ్జయ్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా నందలూరు సొసైటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం మహోత్సవం

### బలిజ సామాజిక వర్గానికి పెద్దపీట అన్ని విధాల రైతులను ఆదుకుంటాం - నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు



**నందలూరు మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు గారి సారధ్యంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతాంగ అభ్యున్నతిని అగ్ర ప్రాధాన్యంగా తీసుకొని,రైతు సంక్షేమానికి అవసరమైన ప్రతి చర్యను వేగవంతం చేస్తుందని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శుక్రవారం నాడు నందలూరు మండలం నందు పర్యటిస్తూ ముందుగా నందలూరు సొసైటీ చైర్మన్ ప్రవీణ్ పసుపులేటి ప్రవీణ్ కుమార్ మరియు డైరెక్టర్లు మాసపల్లె రమణ మరియు శివారెడ్డి గార్లచే నూతన ప్రమాణస్వీకారం చమర్తి జగన్ మోహన్ రాజు చేయించారు. ఈ సందరరేగా చమర్తి మాట్లాడుతూ సహకార సంఘాలు,రైతుల బలానికి పునాదులని,వాటిని మరింత బలోపేతం చేసి ప్రతి రైతు కుటుంబంలో సుసంపన్నత చేకూరేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను వినిపించుకోవడమే,కాకుండా వాటికి తక్షణం పరిష్కారం చూపే సమర్థత,నిజాయితీ పక్షపాతం,ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పాలనలో మూల సూత్రాలు ఈ అభివ ృద్ధి పథంలో ప్రతి ఒక్కరిని భాగస్వాములుగా చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు.అదేవిధంగా చమర్తి సారధ్యంలో బలిజ సామాజిక వర్గానికి పెద్దపీట వేశారని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు,బలిజ సామాజిక వర్గానికి చెందిన వారినే మండల పార్టీ అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,క్లస్టర్ ఇన్చార్జ్లను నియమించినందుకు పార్టీ క్యాడర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వ హయాంలో సొసైటీ వ్యవస్థను అడ్డం పెట్టుకొని అనేక అక్రమాలు చేశారని వైకాపా నాయకులు చేసిన అవినీతి అక్రమాలన్నీ వెలికి తీసి అక్రమార్కులపై ఉక్కుపాదం మోపుతానని నాపై నమ్మకం వుంచి అవకాశం కల్పించిన నియోజకవర్గ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు కి క ృతజ్ఞతలు తెలియజేశారు. అంతకుముందు సొసైటీ చైర్మన్ ఆధ్వర్యంలో చమర్తి జగన్ మోహన్ రాజు కి ఘన స్వాగతం పలికారు.అనంతరం వారు చమర్తికి క ృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సంయుక్త ఎల్ పి ఎం సవరించి కొత్త పాస పుస్తకాలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్** గత ప్రభుత్వ పాలనలో రీ సర్వేలో జరిగిన తప్పు ఒప్పులను సరిదిద్ది సంయుక్త ఎల్పీఎంలను విభజించి కొత్త పాస్ పుస్తకాలను కూటమి ప్రభుత్వం ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు మాజీ జెడ్పిటిసి మల్లు నర్సారెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని రౌతు కుంట సచివాలయంలో తాసిల్దార్ రెవిన్యూ సిబ్బందితో తాసిల్దార్ రెవిన్యూ సిబ్బందితోరెవిన్యూ గ్రామ సభ నిర్వహించారు. ఈ సందరరేగా నర్సారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టాదార్ పాస్ పుస్తకాలపై అప్పటి నాయకుల ఫోటోలు ముద్రించి ఇచ్చారన్నారు. సంయుక్త ఎల్పీఎంలు ఉండడంతో రైతులు పలు రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు తెలిపారు. రైతుల సమస్యలను గుర్తించిన కూటమి ప్రభుత్వం జాయింట్ ఎల్పీఎంలను సవరించి యాజమాన్య హక్క పత్రాన్ని నూతనంగా ముద్రించి రైతులకు అందజేసే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. తాసిల్దార్ సుబ్రహ్మణ్యం రెడ్డి మాట్లాడుతూ రౌతు కుంట గ్రామ పరిధిలో 639 సర్వే నంబర్లకు గాను 808 పాస్ పుస్తకాలు వచ్చినట్లు తెలిపారు. రీ సర్వే ద్వారా వచ్చిన పాస్ పుస్తకాలను రెవెన్యూ అధికారులకు అందజేసి బయోమెట్రిక్ వేసి నూతన పాసు పుస్తకాలను తీసుకోవాలని రైతులకు సూచించారు పాసు పుస్తకాలలోతప్పులు ఉంటే ఫిర్యాదు చేసి తప్పులను సవరించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు ఖాదర్ బాషా, రాజారెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ స్రవంతి, ఆర్ ఐ శ్రీనివాస్ నాయక్,వీఆర్వో ఈశ్వరయ్య, వీఆర్వోలు రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## డీఈఓ సుబ్రహ్మణ్యంకి శుభాకాంక్షలు తెలిపిన ప్రెమ్సా ప్రతినిధులు

### అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనసన్మానం



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె కేంద్రంగా జిల్లా ఏర్పాటు కావడంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించిన జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యంని ప్రెమ్సా ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రెమ్సా అధ్యక్షులు ఎన్.లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ప్రెమ్సా ప్రతినిధులు ప్రసాద్ బాబు,శంకర్,బయ్యారెడ్డి,కేశవ రెడ్డి,సహదేవ రెడ్డి,అశోక్ తదితరులు డీఈఓకి పుష్పగుఛరే అందించి,శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందఠరేగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో మదనపల్లె కేంద్రంగా జిల్లా పరిపాలన ప్రారంభం కావడం శు భసూచకమన్నారు.అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఏర్పాటు కావడం ద్వారా విద్యాప్రమాణాలు మెరుగవుతాయన్నారు.ప్రైవేట్ పాఠశాలల సమస్యలు పరిష్కారానికి విషయాలని డీఈఓకు విజ్ఞప్తి చేశామన్నారు.దీనిపై డీఈఓ స్పందిస్తూ విద్యారంగ సమస్యల పరిష్కారానికి క ృషిచేస్తానని,విద్యాశాఖ అభివ ృద్ధికి అందరూ సహకారం అందించాలని కోరారన్నారు.కొత్త సంవత్సరం – 2026లో ప్రజల దశాబ్దాల కల నెరవేరి మదనపల్లె జిల్లా ఏర్పాటు కావడం చారిత్రాత్మక అధ్యాయమని,విద్యాశాఖ అధికారులు విద్యార్థులకు ప్రెమ్సా తరపున శుభాకాంక్షలు తెలిపారు.

## రైతు పశుపోషకుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని అనంతరాజుపేట పంచాయతీ నారాయణ రాజు పోడు పరిధిలో పల్లె పండుగ 2.0 స్వయం ఉపాధి హామీ కింద ఏర్పాటు చేసిన గోకులం షెడ్డును టీడీపీ పార్టీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ శుభారంభం చేశారు.ఈ సందఠరేగా ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ లు మాట్లాడుతూ గోకులం షెడ్ ద్వారా పశు పోషణ చేస్తున్న రైతులు పాడి పరిశ్రమపై ఆధారపడిన కుటుంబాలకు ఎంతో ఉపయోగం కలుగుతుందని తెలిపారు. గ్రామీణ ఆర్థికాభివ ృద్ధిలో పాడి పరిశ్రమ కీలక పాత్ర పోషిస్తోందని, భవిష్యత్తులో మరిన్ని అభివ ృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నారాయణ రాజు పోడు టిడిపి నాయకులు పందేట వెంకటరామ రాజు, అనంత రాజు పేటకు చెందిన ఆకేపాటి సుకుమార్ రెడ్డితో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాములోరి శోభాయాత్ర ఏర్పాట్లను శ్రీనివాసరెడ్డి పరిశీలన



కడప రూరల్ మేజర్ న్యూస్: అత్యంత వైభవంగా ఈనెల 21, 22న కడప మునిసిపల్ మైదానంలో అయోధ్య ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరగనున్న శ్రీరామ మహా శోభాయాత్ర, శ్రీ సీతారాముల కళ్యాణం కార్యక్రమ ఏర్పాట్లను టిడిపి రాష్ట్ర పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. శ్రీరామ మహా శోభాయాత్ర, సీతారాముల కల్యాణానికి విచ్చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, తగిన ఏర్పాట్లు, ఘనంగా ఉండాలని నిర్వాహకులకు ఆయన సూచించారు. ఈ పరిశీలన లో శోభాయాత్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మెగాక్యాలెండర్ ఆవిష్కరణ

### కొణిదెల శివశంకర్ వరప్రసాద్ వంశవృక్షం జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతం శెట్టి నాగేంద్ర



చిట్వేలి మేజర్ న్యూస్ : కొణిదెల శివ శంకర వరప్రసాద్ వంశవ ృక్షం అంజనీ పుత్రుడు మెగాస్టార్ చిరంజీవి, ఆయన క్యాలెండర్ను ఆవిష్కరణ కార్యక్రమానికి విచ్చేయడం జరిగిందని మెగా క్యాలెండర్ ప్రారంభించడంఓ మరుపురాని మరువలేని వ్యక్తి ఎవరన్నా ఉన్నారంటే ఆయనే మెగాస్టార్ అని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, వెల్లడించారు. శుక్రవారం, తిరుపతి జిల్లా, చిట్వేలి మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన నాయకులు మాదాసు నరసింహ, ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందఠరేగా జనసేన నాయకులు నాగేంద్ర, మాట్లాడుతూ కడప జిల్లా చిరంజీవి యువత ఆధ్వర్యంలో మెగా క్యాలెండర్ విడుదల కావడం జరిగిందన్నారు. చిట్వేలి మండలంలో ఘనంగా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అప్పుడప్పుడు మా నాయకుడు చెబుతూ ఉంటాడు గాజు పగిలేకొద్దికి పదునెక్కుతుంది కచ్చితంగా గుర్తుపెట్టుకో అని అంటాడు. గ్లాస్ అంటే సైజు కాదు సైన్యం కనిపించని సైన్యం అని అంటాడని జనసేన అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయన శక్తి ప్రపంచానికే చాటి చెప్పే వ్యక్తిగా నిలిచారని ఆయన కొనియాడారు. సింహాన్ని ఎవరూ పిలిచి అడవికి రాజును చేయలేదన్నారు. దాని శక్తి సామర్థ్యాలే దానికి ఆ ఘనత సాధించి పెట్టాయని గుర్తు చేశారు. సినీ పరిశ్రమకు మా గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ కూడా అంతేనన్నారు. వారు యుద్ధం చేస్తుంది. రేపటి కోసం భావితరాల యువత భవిష్యత్తు కోసమని ఆయన వెల్లడించారు. మెగా కుటుంబాన్ని అభిమానించే వారే కాదు గుండెల్లో గుడి కట్టుకున్న వారు దేశంలో ఎంతోమంది ఉన్నారని గుర్తు చేశారు. ఒక మార్పు కోసం యుద్ధం చేయాల్సి వస్తే 99 సార్లు శాంతియుతంగానే ప్రయత్నిస్తాను అని చెప్పిన నాయకుడు పవన్ కళ్యాణ్, అని కొనియాడారు. నూతన సంవత్సర మెగా క్యాలెండర్ ను ఆవిష్కరించినందుకు గర్వంగా భావిస్తూ ఈ సందఠరేగా మెగా కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఆ కుటుంబానికి ఎప్పుడు రుణపడి ఉంటానని ఈ సందఠరేగా నాగేంద్ర, వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మద్దూరి మన్మథ, షేక్ రియాజ్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుపాకుల పెంచలయ్య, సింగిరి సుబ్రహ్మణ్యం, కంచర్ల సుధీర్ కుమార్ రెడ్డి, పెద్దం గారి సాయి, టిడిపి నాయకులు గొబ్బిళ్ళ చంగల్ రాయుడు, మాదాసు శివ, మోడం చిరంజీవి, కొనిశెట్టి చక్రి, దాది చంద్ర, సతీష్ రెడ్డి, మహంకాళి నాగేంద్ర, పవన్ రాజు, గంధం శెట్టి వెంకటేష్, పున్నారెడ్డి, తోట శివప్రసాద్, సిరిగిరి కుప్పయ్య, లక్ష్మీ క ృష?య్య, మహేష్, చిరంజీవి అభిమానులు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# మిట్స్ యూనివర్శిటీని సందర్శించిన పాలిటెక్నిక్ విద్యార్థులు





**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బీ యూనివర్సిటీని చంద్రగిరి ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాల యొక్క ఈసీఈ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్) విభాగం విద్యార్థులు శుక్రవారం యూనివర్సిటీ విజిటులో భాగంగా సందర్శించారని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్ తెలిపారు.ఈ పర్యటనలో విద్యార్థులు యూనివర్శిటీలోని అత్యాధునిక ల్యాబొరేటరీలు,పరిశోధనా విభాగాలు మరియు సాంకేతిక వసతులను సందర్శించడం ద్వారా వారు పరిశ్రమలో జరుగుతున్న నూతన మార్పులు,రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ పద్ధతులు మరియు ప్రాక్టికల్ ఇంజనీరింగ్ నైపుణ్యాల గురించి లోతైన అవగాహన పొందారు.ఈ సందఠరేగా మిట్స్ ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి.కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ప్రచురణ,పరిశోధన మరియు ఆవిష్కరణలు అత్యంత కీలకమైనవని,ప్రచురణ ద్వారా విద్యార్థులు చేసిన ప్రాజెక్టులు,సాంకేతిక పేపర్లు మరియు కొత్త ఆలోచనలు సమాజానికి,పరిశ్రమలకు తెలిసేలా అవుతాయన్నారు.విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం,ఆలోచనా సామర్థ్యాన్ని ప్రతిబింబించడమే కాకుండా ఉన్నత విద్య లేదా ఉద్యోగ అవకాశాల సమయంలో రెజ్యూమేకు అదనపు విలువను అందిస్తుందన్నారు.ఇలాంటి సందర్శన ద్వారా ఉన్నత విద్య అయిన బీటెక్ మరియు ఎంటెక్ కోర్సులు ఎలా ఉంటాయో ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం లభిస్తుందని,కాలేజీ క్యాంపస్ వాతావరణం,విద్యార్థి జీవితం మరియు కార్యక్రమాలను ప్రత్యక్షంగా చూసి ఉన్నత విద్య పట్ల ఆసక్తి పెరుగుతుందని ప్రభుత్వ పాలిటెక్నిక్ లెక్చరర్ వి.పణి కుమార్ తెలిపారు.పరిశ్రమ – అకాడమీ సంబంధాలు,ప్లేస్‌మెంట్లు,ఇంటర్న్‌షిప్ అవకాశాల గురించి తెలుసుకోవడం ద్వారా కెరీర్ ప్లానింగ్ మరింత బలపడుతుందన్నారు.ఈ పర్యటన విద్యార్థుల పరిశ్రమ అవగాహనను పెంచి,వారి ఇంజనీరింగ్ రంగంలో భవిష్యత్తు అభివ ృద్ధికి దోహదపడుతుందని ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాల అధ్యాపకులు పి.రజని మరియు వి.విజయ కుమార్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి.రెడ్డి హేమంత,డాక్టర్ జి.సుబ్బారావు మరియు 50 మంది ప్రభుత్వ పోలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నలుగురు ఎంపిక



**పులివెందుల మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు నలుగురు జిల్లా పరిషత్ హై స్కూల్, నల్లపురెడ్డి పల్లి విద్యార్థులు ఎంపిక అయినారు. గత నెల అన్నమయ్య జిల్లా కలికిరి లో రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ -14 బాలురు మరియు బాలికల హ్యాండ్ బాల్ పోటీలలో మంచి ప్రతిభ కనపరిచి ఇద్దరు బాలురు మరియు ఇద్దరు బాలికలు ఎంపిక అయ్యారు.బాలురుల విభాగం లో నల్లపురెడ్డి పల్లి పాఠశాల 8వ తరగతి విద్యార్థులలు అన్వర్ మరియు వెంకట వివేకవర్ధన్ లు ఎంపికయ్యారు.బాలికల విభాగం లో 7 వ తరగతి విద్యార్థులు ఖైరూన్ మరియు మౌనిక లు ఎంపికయ్యారు.ఎంపికైన వీరు ఈ నెల 5 నుండి 10 తేది వరకు రాజస్థాన్ రాష్ట్రము లోని చిత్తూర్గడ్ లో జరిగే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ స్కూల్ గేమ్స్ లో పాల్గొంటారు.వీరు ఎంపిక అయినందుకు ఈ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిచంద్రా రెడ్డి గారు మరియు వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

## యుటిఎఫ్ 2026 క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



ఖాజీపేట మేజర్ న్యూస్ : యుటిఎఫ్ 2026 డైరీ, క్యాలెండర్, గోడ పత్రాలను శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఇఒ1స్వర?లత, ఎంఇఒ2 సత్యనాగరాజ, అప్పనపల్లి బాయ్స్ హై స్కూల్లో హెడ్మాస్టర్ వెంకటసుబ్బయ్య, ఖాజీపేట బాయ్స్ హైస్కూల్ లో బాలఅంకిరెడ్డి, ఖాజీపేట గర్ల్స్ హైస్కూల్లో హెడ్ మిస్ ట్రేస్ సుజాతమ్మ, ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని, ప్రభుత్వ పాఠశాలల అభివ ృద్ధికి ఉపాధ్యాయులందరూ క ృషి చేయాలని కోరారు. యుటిఎఫ్ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యల పరిష్కారంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్రోల్మెంట్ శాతం పెరగడానికి యుటిఎఫ్ క ృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండయ్య, వీరనారాయణ, రాజేష్, బాల ఓబులరెడ్డి, మధుబాబు, శ్రీనివాసులు, ప్రసాద్, మల్లికార్జున, సుమన్, జానకిరామ్, సుబ్బారెడ్డి, ప్రశాంతి జ్యోత్స్న,పాల్గొన్నారు

# ప్రభుత్వ రాజ్యముద్రతో రైతులకు పాసు పుస్తకాల పంపిణీ

పెదనపాడులో రెవెన్యూ గ్రామసభ ప్రారంభం

రీ సర్వే పూర్తయిన రైతులకు కొత్త పట్టాదారు పుస్తకాలు పంపిణీ

తహసిల్దార్ శోభన్ బాబు



**ఎర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ రాజముద్రతో రైతులకు అందజేసిన పాసు పుస్తకాలు ఉపకరిస్తాయని తహసిల్దార్ శోభన్ బాబు అన్నారు. మండల పరిధిలోని పెదనపాడు గ్రామంలో గ్రామ సభ తహసిల్దార్ శోభన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. రీ సర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాత పట్టాదారు పాసుపుస్తకాలను తీసుకొని నూతన పట్టాదారు పాసుపుస్తకాల ను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రైతులు తమ భూములకు సంబంధించిన శాశ్వత రికార్డును పొందేందుకు ఈ గ్రామసభలు ఒక మంచి వేదిక అని అన్నారు. భవిష్యత్తులో భూ తగాదాలకు ఆస్కారం ఉండదని తెలిపారు. రైతులకు భవిష్యత్తులో భూ లాభేదేవులలో ఇబ్బందులు ఉండవని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రమీల, వీఆర్వో, కూటమి నాయకులు శ్రీనివాసులు రెడ్డి సచివాలయ సిబ్బంది లతోపాటు రైతులు పాల్గొన్నారు.

## పి.యంబి ఎన్ ఎఫ్ ఎస్ ఎం. శిక్షణ కార్యక్రమం




**పెండ్లిమర్రి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వ్యవసాయ రైతులు , అనుబంధ రంగాలైన వెలుగు మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వారితో ఈ కార్యక్రమం డాక్టర్ ఎం.నాగరాజు వారి అధ్యక్షతన నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో సేంద్రియ వ్యవసాయ ప్రాముఖ్యత పెరుగుతూ ఉందని, రైతులు విచ్చలవిడిగా ఎరువులు వాడడం వలన అనేక ఆరోగ్య సమస్యలు వచ్చి ప్రజలందరూ అనారోగ్యం పాలవుతున్నారు అని తెలియజేశారు. గౌరవ ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఈ విషయం స్వయంగా ముఖ్యమంత్రి గారే తెలియజేశారు. అందుకుగాను రైతు సాధికార సంస్థ వారు అన్ని రకాలుగా సహకారం అందిస్తున్నారని, కావున గ్రామ రైతులు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవకాశాన్ని వాడుకొని ప్రకృతి వ్యవసాయ సాగు విస్తీర్ణాన్ని పెంచి మండలాన్ని ఆదర్శ మండలం గా తీర్చిదిద్దాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.అరవింద నాయక్ ,ఏవో సుచిత్ర, వీ.ఐ.ఏ.లు ,వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్టు

రూ. 92,950 నగదు స్వాధీనం




**కడప క్రైమ్ మేజర్ న్యూస్ :** కడప నగరంలో చిన్న చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నానా పల్లి లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు చిన్న చౌకు సి.ఐ ఓబులేసు తెలిపారు. వారి నుండి రూ.92,950 నగదు, 52 పేక ముక్కలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సి.ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఐలు రాజరాజేశ్వర రెడ్డి, రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# అధునాతన సాంకేతికతతో భూ వివాదాలకు చెక్

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ స్పష్టం

రైతు సమస్యల పరిష్కారమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా వెల్లడి




మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : నూతన పట్టాదారు పాస్ పుస్తకాలతో రెవెన్యూ సమస్యలు పరిష్కారమవుతాయని ఆధునిక సాంకేతికత జోడింపుతో భూవివాదాలకు చెక్ పెట్టగలుగుతామని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం మదనపల్లె మండలం,అంకిశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించబడిన రెవెన్యూ గ్రామసభల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా,సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి,మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం రాయల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు అనంతరం అంకిశెట్టిపల్లి గ్రామంలో మొట్టమొదటి ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించడం సంతోషదాయకమన్నారు. మదనపల్లె, చుట్టుప్రక్కల ప్రాంతాలలో ముఖ్యమైన సమస్య భూ సమస్య అని,ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రీసర్వే కార్యక్రమంలో అధునాతన సాంకేతికత ద్వారా భూ సమస్యలను, వివాదాలను పరిష్కరించగలుగుతామన్నారు. ఈ అధునాతన సాంకేతికతతో సెంటీమీటర్ కూడా తేడా జరగకుండా రీ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. అధునాతన సాంకేతికత ద్వారా రైతుకు ఎంత భూమి ఉంది,ఎక్కడ ఉంది తదితర అంశాలను చాలా స్పష్టంగా మరియు సులభంగా గుర్తించగలుగుతామన్నారు. జిల్లా ఏర్పాటు అనంతరం యాదృచ్ఛికంగా ఈ ప్రాంతంలో ముఖ్య సమస్య అయిన భూ సమస్యపైనే మొదటి కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని, భూ సమస్యల పరిష్కారానికి ఇది ఒక నాందిగా ఉంటుందన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రణాళిక బద్ధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందన్నారు. రెవెన్యూ గ్రామసభలను సచివాలయ స్థాయిలో నిర్వహిస్తున్నామని ప్రజలందరూ ఈ కార్యక్రమాలను వినియోగించుకోవాలని సూచించారు. నూతన పట్టాదారు పాస్ పుస్తకాలలో తప్పులు దొర్లితే వాటిని అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ మదనపల్లి కేంద్రంగా అన్నమయ్య జిల్లా ఏర్పాటు అనంతరం రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాన్ని అంకిశెట్టిపల్లి గ్రామంలో నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ గీతాన్ని అందించిన నేల మదనపల్లి అని,ఎటువంటి ఉపోద్ఘాతము అవసరం లేని ప్రాంతం మదనపల్లి అని పేర్కొన్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంతోనే రైతులు ఆనందంగా ఉంటారని,కూటమి ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. గత ప్రభుత్వం డీకేటి భూములను స్వప్రయోజనాలకు ఉపయోగించుకున్నారని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం డీకేటి భూములను భూమిలేని రైతులకు అందించిందని ఎంతో పారదర్శకంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. మదనపల్లె వాసుల కోరిక మేరకు అన్నమయ్య జిల్లా మదనపల్లి,అని వచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. మదనపల్లి సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ గ్రామసభలను ఈనెల 2 నుండి 9వ తారీకు వరకు నిర్వహిస్తోందని,ఈ కార్యక్రమాల ద్వారా రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాసుపుస్తకాలు ప్రజలకు అందిస్తోందని పేర్కొన్నారు. మదనపల్లి నియోజకవర్గంలోని అంకిశెట్టిపల్లి గ్రామంలో ఈరోజు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. నూతన పాసు పుస్తకాలలో ఏమైనా తప్పులు దొర్లితే వాటిని వెంటనే పరిష్కరించుకోవచ్చున్నారు. మదనపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ జంగాల శివరాం మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పట్టాదారు పాసుపుస్తకాలపై బొమ్మలు ఉండేవని ఇప్పుడు అలా కాకుండా రాజముద్రతో పాసు పుస్తకాలు ముద్రించి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతులు రుణాల కోసం తమ పాసు పుస్తకాలను బ్యాంకులో తాకట్టు పెట్టి ఉంటారని,అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి బ్యాంకర్లకు తెలిపి నూతన పాసు పుస్తకాలను తీసుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. అంకి శెట్టిపల్లి టిడిపి ఇన్చార్జ్ జంగాల వెంకటరమణ మాట్లాడుతూ నూతన పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం గ్రామపంచాయతీలో జరగడం ఆనందంగా ఉందన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్, సబ్ కలెక్టర్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం దిగ్విజయంగా ముగిసిందన్నారు. అనంతరం అంకిశెట్టిపల్లి గ్రామానికి చెందిన పలు రైతులకు జిల్లా కలెక్టర్,ఎమ్మెల్యే,సబ్ కలెక్టర్ మరియు మార్కెట్ యార్డ్ చైర్మన్ చేతుల మీదుగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు.

## భక్తుల పై దాడి చేస్తున్న ఆక్రమణదారులు



**మైదుకూరు మేజర్‌న్యూస్:** భారతదేశంలో పురాతన ఆలయాలు చాలాచోట్ల ఉన్న విషయాలు మన పురావస్తు శాస్త్రవేత్తలు అనేకచోట్ల కనుగొంటూ పురాణాలలో కూడా మన చరిత్ర లు కూడా ఉన్నాయి. కడప జిల్లా మైదుకూరు మండలంలోని గంజికుంట పంచాయతి గ్రామ పొలం సర్వే నెంబర్ 802లో పురాతన ఆలయం నిర్మించి ఉంది. ఇక్కడ భక్తులు యల్లమ్మ తల్లిని కొలుస్తూ ఇంటిపేరుగా పెట్టుకొని అమ్మవారిని కొలిచే కుటుంబాలు జిల్లాలో అనేకచోట్ల ఉన్నారు. కొంతమంది బతుకుతెరువు కోసం గ్రామాలు వదిలి బయటకి వెళ్లి చదువు నిమిత్తం బతుకుతెరువు కోసం అనేక చోట్ల స్థిరపడి ఉన్నారు. అయితే గంజికుంట గ్రామ పొలం సర్వే నెంబరు 802 లో యల్లమ్మ తల్లి దేవాలయం ఉన్న ఆనవాళ్లు గుడి ఉన్న గ్రామంలోని కుటుంబ సభ్యులు దేవాలయం భూమిని గత కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయం చేస్తూ ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న భక్తులు ఆలయం దగ్గర అమ్మవారి సేవలో ఉండగా గ్రామ సభ్యుల్లో భూమిని ఆక్రమించి అనుభవిస్తున్న వ్యక్తులు భక్తులపై దాడికి ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. అదే భూమిలో రెవెన్యూ అధికారులు ఈ సర్వే నెంబర్ ఆక్రమించిన ఎడల చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని తహసిల్దారు వారు హెచ్చరిక బోర్డు ఏర్పాటుచేసిన వారి హెచ్చరికను కూడా పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా భక్తులపై దాడి చేస్తున్న విషయాన్ని మీడియాకు తెలియజేశారు రెవెన్యూ అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని అలాగే పోలీసులు కూడా భక్తులపై దాడి చేసిన వారిపై కూడా చర్యలు చేపట్టాలని వేడుకుంటున్నారు.

## రీ సర్వే పూర్తయిన రైతులకు కొత్త పట్టా పాస్‌బుక్కుల పంపిణీ

తహసీల్దార్ యేమిరెడ్డి సంజీవరెడ్డి



**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** దువ్వూరు మండల పరిధిలోని గ్రామంలో శుక్రవారం రెవిన్యూ గ్రామసభను తహసీల్దార్ సంజీవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, రీసర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో రైతులకు పాత పట్టా పాస్‌బుక్కులు తీసుకుని కొత్త పట్టా పాస్‌బుక్కులు అందజేసే కార్యక్రమానికి ఈ గ్రామసభ ద్వారా శ్రీకారం చుట్టారు, ఈ సందర్భంగా తహసీల్దార్ సంజీవరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే మొదటి దశ పూర్తయిన గ్రామాల్లో భూ రికార్డుల్లో ఉన్న తప్పులను సరిదిద్దుతూ, రైతులకు సరైన హక్కులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు, ఈ గ్రామసభల ద్వారా రైతుల భూ సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కారం చూపించేందుకు అవకాశం కలుగుతుందని చెప్పారు. రైతులకు నూతన పట్టా పాస్‌బుక్కులు అందజేయడం ద్వారా భూ రికార్డులు మరింత పారదర్శకంగా మారుతాయని, భవిష్యత్తులో భూలావాదేవీలలో ఇబ్బందులు ఉండవని రైతులకు వివరించారు. రైతుల హక్కులను కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ చర్యలు చేపడుతోందని తెలిపారు. గ్రామసభలో రైతులు తమ భూ సమస్యలు, సర్వేలో ఎదురైన ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు, వాటిని పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు, అలాగే శనివారం కూడ గుడిపాడు గ్రామంలో రెవెన్యూ గ్రామసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ జాన్సన్, టిడిపి నాయకులు గంగిరెడ్డి గారి భాస్కర్ రెడ్డి వీఆర్వో పజిల్ ఆలీ,గ్రామ సర్వేరు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రేపు ప్రొద్దుటూరులో ఉచిత వైద్య శిబిరం

## రోబోటిక్ కీళ్ళ మార్పిడి సర్జన్ డా.విద్యాసాగర్ రెడ్డి



కడప టౌన్, మేజర్‌న్యూస్: విద్యాసాగర్ హాస్పిటల్ కడప వారి ఆధ్వర్యంలో ఈనెల 4 వ తేదీ ఆదివారం ప్రొద్దుటూరు లోని జార్జి క్లబ్ లో మోకాళ్ల నొప్పులపై ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ప్రఖ్యాత రోబోటిక్ కీళ్ళ మార్పిడి సర్జన్ డా.సి.విద్యాసాగర్ రెడ్డి తెలిపారు. 4 వ తేదీ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఈ ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు.ఆర్థోపెడిక్ అండ్ రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్స కేంద్రంగా విద్యాసాగర్ హాస్పిటల్ ప్రసిద్ధి చెందిందన్నారు. రాయలసీమలోనే మొట్టమొదటిగా ప్రపంచస్థాయి రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలను విద్యాసాగర్ హాస్పిటల్ కడప లో ఆరంభించామని చెప్పారు.కాగా డాక్టర్ విద్యాసాగర్ రెడ్డి 18 సంవత్సరాల అపార అనుభవం కలిగి, విజయవంతంగా 7500 లకు పైగా మోకాలి కీళ్ల మార్పిడి,550 కి పైగా రోబోటిక్ కీళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించారు.ఈ శిబిరంలో ఉచిత డాక్టర్ కన్సల్టేషన్, అత్యాధునిక డిజిటల్ ఎక్స్-రే మెషిన్ తో అవసరమైన వారికీ ఉచిత మోకాలి ఎక్స్-రే తీస్తారు. ప్రొద్దుటూరు పరిసర ప్రాంత ప్రజలు పేర్ల నమోదు కొరకు సెల్ నెంబర్లు 7337003322, 7661893909.లను సంప్రదించాలని నిర్వాహకులు కోరారు.

# డీఐఈఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.రవి

## శుభాకాంక్షలు తెలిపిన శ్రీవిద్యా వికాస్ ప్రిన్సిపాల్



మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : నూతనంగా ఏర్పాటైన మదనపల్లి జిల్లా కేంద్రంలో డిస్ట్రిక్ట్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ (డీఐఈఓ)గా రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ నేపథ్యంలో పట్టణంలోని శ్రీ విద్యా వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ ఇ.శివ శంకర్ మరియు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా శివశంకర్ మాట్లాడుతూ ప్రైవేట్ ఇంటర్మీడియట్ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యల క ృషి చేయాలని డీఐఈఓను కోరడం జరిగిందన్నారు.రవి ఎంతో సమర్థవంతమైన అధికారి అని ఆయనను డీఐఈఓగా నియమించడం శుభసూచకమన్నారు.అనంతరం డీఐఈఓ రవి మాట్లాడుతూ జిల్లాల ఇంటర్మీడియట్ విద్యావిభాగాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు.ఇందుకు ప్రైవేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు సహకరించాలని సూచించారు.

# రేషన్ కార్డుదారులకు గోధుమపిండి పంపిణీ



**కడప టౌన్, మేజర్‌న్యూస్:-** నగరంలోని 27వ డివిజన్ గౌస్ నగర్ యందు రేషన్ షాప్ నెంబర్ 53 లో తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన గోధుమపిండి ప్యాకెట్లను ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే ఆర్.మాధవి రెడ్డి రేషన్ కార్డు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం ప్రజా పాలన కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న సంక్రాంతి పండుగను ద ృష్టిలో ఉంచుకొని కేవలం రూ.20 లకే గోధుమపిండిని రేషన్ కార్డు ధరలకు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుదారులందరూ రేషన్ షాపులలో తప్పనిసరిగా గోధుమపిండిని తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా క ృషి చేస్తున్నామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో గౌస్ నగర్ 165 వ పోలింగ్ బూత్ ఇంఛార్జ్ షేక్ అమానుల్లా, టిడిపి నాయకులు వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

## పులివెందుల డీఎస్పీ మురళి నాయక్



**పులివెందుల, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని పులివెందుల డిఎస్పి మురళి నాయక్ అన్నారు. శుక్రవారం పులివెందులలోని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో 37వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తే ఎలాంటి రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చున్నారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్లు ధరించాలని, అలాగే లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు లైసెన్స్ లేకుండా తమ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మోటారు ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆర్టీసీ డిఎం ప్రేమ కుమార్, రోడ్లు భవనాల శాఖ ఈ ఈ మాధవి, డి ఈ జగదీశ్వర్ రెడ్డి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు


# ఎస్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా రూపానంద రెడ్డి



**రైల్వేకోడూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టియు) 2026 సంవత్సర డైరీ మరియు క్యాలెండర్ ను శుక్రవారం రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్, కడప జిల్లా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ ముక్కారూపానందరెడ్డి మరియు నియోజకవర్గ టిడిపి మహిళ నాయకురాలు శ్రీ వరలక్ష్మి ఆవిష్కరించారు. ఎస్ టి యు పుల్లంపేట మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగినది.

ఈ సందర్భంగా ఆరవ శ్రీధర్,రూపానంద రెడ్డి మాట్లాడుతూ డైరీ ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉందని, ఇందులో ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ కు సంబంధించిన సమాచారం ఉపాధ్యాయులకు సంబంధించిన జీఓ లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి డి. హరినాథ్,మండల ఉపాధ్యక్షుడు సి. రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ



**గుర్రంకొండ మేజర్‌న్యూస్ :** గుర్రంకొండ మండలం సంగసముద్రం గ్రామంలో జరిగిన నూతన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ.... రీ సర్వే జరిగిన గ్రామాలలో పట్టాదారు పాసుపుస్తకాలపై బొమ్మలను తీసివేసి రాష్ట్ర ప్రభుత్వ చిహ్నాన్ని కలిగిన పట్టాదారు పాసు పుస్తకాలను రెవెన్యూ గ్రామసభలలో పంపిణీ చేయనున్నారని పేర్కొన్నారు. రీసర్వే ద్వారా పలు రెవిన్యూ, భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం నాంది పలికిందన్నారు. నూతన పాసు పుస్తకాలలో తప్పులు దొర్లితే అర్జీ పెట్టుకొని వెంటనే సమస్యను పరిష్కరించుకోవచ్చని ప్రజలకు సూచించారు.అనంతరం సంగసముద్రం గ్రామానికి చెందిన పలు రైతులకు... జిల్లా సంయుక్త కలెక్టర్ చేతుల మీదుగా నూతన పట్టాదారు పాస్ పుస్తకాలను అందించారు.

# ప్రమాదకరంగా విద్యుత్ నియంత్రికలు

## కూలేందుకు సిద్ధంగా ఉన్న దిమ్మెలు



**పులివెందుల మేజర్‌న్యూస్:** పులివెందుల మండలం పరిధిలోని నల్లపురెడ్డి పల్లె గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేసేందుకు ఏర్పాటు చేసిన దిమ్మెలు నే ర్రలు చీలి కూలెందుకు సిద్ధంగా ఉన్నాయి. ట్రాన్స్ఫార్మర్ల కోసం ఏర్పాటు చేసిన దిమ్మెలు నే ర్రలు చీలడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాన్స్ఫార్మర్లు కింద ఏర్పాటుచేసిన దిమ్మెలను తొలగించి వాటి స్థానంలో కొత్తటి ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# NTA (నోబుల్ టీచర్స్ అసోసియేషన్) క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ



పుల్లంపేట : 2026 NTA క్యాలండర్, డైరీ, స్టిక్కర్లను ఆవిష్కరిస్తున్న పుల్లంపేట మండలం విద్యాశాఖ అధికారులు శ్రీ జి.చక్రధర్ రాజు గారు, శ్రీ డి.నాగ తిరుమల రావు గారు మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి శీపాల మహేష్ గారు, పుల్లంపేట %చీూ% అధ్యక్షులు శ్రీ పాల చంద్రశేఖర్ గారు, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎల్ లక్ష్మీ నరసయ్య గారు, ట్రెజరర్ శ్రీ ఎస్ శ్రీనివాసులు రాజుగారు, శ్రీ కె.కుమారస్వామి గారు,ఉపాధ్యాయ బ ృందం మరియు ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శీపాల మహేష్ గారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను మా ద ృష్టికి తీసుకొని వచ్చినట్లయితే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి క ృషి చేస్తామని తెలిపారు.

# అన్ని పంచాయతీల్లో ప్రత్యేక గ్రామసభలు

## పీలేరు ఎం.పి.డి.ఓ శివశంకర్



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జనవరి 5వ తేదీ (సోమవారం) ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని పీలేరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి(ఎం.పి.డి.ఓ) శివశంకర్ ఆదేశించారు. ఈ మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ అధికారులతో ఎం.పి.డి.ఓ శివశంకర్, ఏ.పి.ఓ అశోక్ రెడ్డి కలిసి జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సమావేశంలో ప్రత్యేక గ్రామసభల అజెండాను వివరించారు. ముఖ్యంగా గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా అభివృద్ధి చేయడంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే వికసిట్ భారత్ గ్రామీణ రోజుగార్ అజీవిక మిషన్ (గ్రామీణ)2025 చట్టం పై గ్రామస్థులకు విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని ఎం.పి.డి.ఓ వివరించారు.ఈ అంశాలపై గ్రామసభలలో ప్రజాప్రతినిధులు, రైతులు, మహిళలు, కూలీలు తదితర వర్గాలకు సమగ్రంగా అవగాహన కల్పించాలని గ్రామ పంచాయతీ అధికారులకు సూచించారు. గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరు గ్రామసభల్లో పాల్గొని ప్రభుత్వ పథకాలపై స్పష్టత పొందాలని ఎం.పి.డి.ఓ శివశంకర్,ఏ.పి.ఓ అశోక్ రెడ్డి లు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## డంపింగ్ యార్డ్ ను పరిశీలించిన ఎంపీడీవో

చిన్నమండెం మేజర్‌న్యూస్ : చిన్నమండెం మండలంలోని చాకిబండ గ్రామపంచాయతీలో శుక్రవారం చిన్నమండెం ఎంపీడీవో ఏ ఆదినారాయణ డంపింగ్ యార్డ్ ను పరిశీలించారు అక్కడ తడి చెత్త మరియు పొడి చెత్త విడివిడిగా చేసుకుని వాటిని నాడ ఫిట్ నందు ఎలా నింపాలో అనే విషయాన్ని గ్రామస్తులకు చెత్త సేకరించి సిబ్బందికి తెలియజేయడం జరిగినట్లు పంచాయతీ సెక్రెటరీ తెలియజేశారు అలాగే వర్మి కంపోస్ట్ తయారీ గురించి దాని ప్రయోజనాల గురించి మరియు డంపింగ్ యార్డ్ లో వానపాములను అందులో వదల వలెనని ఆయన తెలిపారు వాటి ద్వారా ఎరువు ఎలా తయారవుతుందో అవి రైతులకు ఎలా ఉపయోగపడుతుందో ఆ ఎరువులను పంట పొలాలకు ఎలా ఉపయోగించాలి ఎంపీడీవో ఆదినారాయణ వివరంగా తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ అధికారి ఎరువుల దుకాణం ఆకస్మిక తనిఖీ




పీలేరు మేజర్‌న్యూస్ : పీలేరు మండలం వ్యవసాయ అధికారిని ఓ.రమాదేవి ప్రైవేటు డీలర్ల షాప్ లో శుక్రవారం యూరియా పంపిణీ పర్యవేక్షించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ యూరియా తలపుల-1, తలుపుల -2, దొడ్డిపల్లి ,రైతు సేవ కేంద్రాలలో మరియు కిసాన్ అగ్రి క్లినిక్, అన్నమయ్య రైతు మ్యాక్స్ లిమిటెడ్ తలపుల, అన్నపూర్ణ సీడ్స్ అండ్ ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ డీలర్ల షాపులలో మొత్తం 85 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉన్నదని రైతులు పంటలకు సరైన దశలో సరైన మోతాదులో వేసుకుని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పీలేరు మరియు తలపుల ప్రైవేట్ డీలర్ల దగ్గర ఎరువులు తీసుకునే రైతులు తమ రైతు సేవా కేంద్ర సిబ్బందిని సంప్రదించి తమ పంటలకు సరిపడా యూరియాకు టోకెన్లు తీసుకుని వెళ్లాలని తెలిపారు.

## బి.కొత్తకోట మున్సిపాలిటీలో లేఅవుట్ల క్రమబద్ధీకరణ



బి.కొత్తకోట,మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా,తంబళ్లపల్లె నియోజకవర్గం,బి.కోతకోట మున్సిపాలిటీ పరిధిలో లేఅవుట్ల క్రమబద్ధీకరణకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ కమిషనర్ జి.వి.పల్లవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు.ప్రభుత్వ ఉత్తర్వులు (జి.ఓ.ఎం.ఎస్. నెం.134) ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెం.885/2,4పీలో గల 1.34 ఎకరాల భూమికి క్రమబద్ధీకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు.ఈ నేపథ్యంలో లేఅవుట్ క్రమబద్ధీకరణకు సంబంధించిన మార్పులు,చేర్పులు,అభ్యంతరాలు లేదా ఇతర సూచనలు ఏవైనా ఉన్నట్లయితే,అవి ఏడు రోజులలోపు తమ దృష్టికి తీసుకురావాలని కమిషనర్ సూచించారు.ఈ అవకాశాన్ని నగర పంచాయతీ ప్రజల సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నగర పంచాయతీలో తొలి బిపిఎస్ అప్రూవల్



బి.కొత్తకోట,మేజర్ న్యూస్: బి.కొత్తకోట నగర పంచాయతీ నందు మొదటి బిపిఎస్ అప్రూవల్ అయింది.బి.కొత్తకోట ప్రజలు గుర్తించి బీపీఎస్ స్కీమ్ సద్వినియోగం చేసుకోవలసిందిగా కమిషనర్ జి.వి పల్లవి కోరారు.అలాగే బీపీఎస్ అండ్ ఎల్.ఆర్.ఎస్ స్కీమ్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ సెక్షన్ రెడెమ్మ,జనార్ధన్ మరియు రాజేంద్ర ఇంజనీర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఎమ్మార్వో ల సమక్షంలో పట్టాదార్ పాస్‌బుక్కుల పంపిణీ



:రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్.రైల్వే కోడూరు మండలంలో గంగరాజుపురం గ్రామంలో నూతన పట్టాదార్ పాస్‌బుక్కులు భూమి యాజమాన్య హక్కుపత్రాల పంపిణీ కార్యక్రమంలో ముక్కా రూపానంద రెడ్డి , అరవ శ్రీధర్ పాల్గొన్నారు.ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఏపీ రీ సర్వే ప్రాజెక్టులో భాగంగా గంగరాజుపురం గ్రామంలో నూతన పట్టాదార్ పాస్‌బుక్కులు, భూమి యాజమాన్య హక్కుపత్రాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి ప్రభుత్వ విప్ శాసనసభ్యులు అరవ శ్రీధర్ హాజరై లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రీ సర్వే ప్రాజెక్టు ద్వారా రైతులకు భూమి యాజమాన్య హక్కులపై పూర్తి భద్రత కలుగుతుందని అన్నారు. నూతన పట్టాదార్ పాస్‌బుక్కులు అందడం వల్ల భూ వివాదాలకు చెక్ పడుతుందని, పారదర్శక పాలనకు ఇది నిదర్శనమని తెలిపారు. రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు.అదేవిధంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రైతులకు భూమి హక్కులపై పూర్తి స్పష్టత లభించడమే కాకుండా, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న సంస్కరణల్లో ఇది ఒక కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్తులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఆటో బోల్తా పడి వ్యక్తి మృతి



కలికిరిమేజర్ న్యూస్:-ఆటో అదుపు తప్పి బోల్తా పడి ఆటో డ్రైవర్ మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు జనవరి 1వ తేదిన సాయంత్రం సమయంలో గండబోయినపల్లి కి చెందినా షేక్ ఇంతియాజ్(35) అను అతను ఒంటిల్లు నుంచి కలికిరికి ఆటో తోలుకుంటూ వస్తూ మార్గ మధ్యలో పల్లెలవారిపల్లి సమీపం లో రోడ్ మలుపు వద్ద ఆటో వేగం గా వస్తూ, ఆ ఆటోను అదుపుచేయలేక ప్రమాదవశాత్తు ఆటో బొల్తాపడి షేక్ ఇంతియాజ్ అనే వ్యక్తి మృతిచెందినాడు. మృతుని భార్య షెహనాజ్ పిర్యాదు ఇవ్వగా కలికిరి ఇన్స్పెక్టర్ వారి ఆదేశాల మేరకు కేసు నమోదు చేయడం జరిగింది.

## సేవలు నిరాటంకంగా కొనసాగిస్తున్న మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్;** స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ నందు గుర్తు తెలియని వ్యక్తి అనారోగ్యం చేత మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బందువులు ఎవరు ముందుకు రాకపోవడంతో హాస్పిటల్ సిబ్బంది ఫోన్ ద్వారా మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబహన్ ను సంప్రదించగా వారు వెంటనే స్పందించి శుక్రవారం హిందు స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫౌండేషన్ అహమ్మద్ హుస్సేన్, వైస్ ప్రెసిడెంట్ మునీంద్రా, కృప ఆగ్ని షారోన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండల సింగల్ విండో త్రీ మెన్ కమిటీ డైరెక్టర్‌గా శివారెడ్డి



నందలూరు మేజర్ న్యూస్:నందలూరు మండలంలోని సింగిల్ విండో డైరెక్టర్ గా బిజెపి నుండి ఆంధ్ర శివారెడ్డి అన్నమయ్య జిల్లాపార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఆధ్వర్యంలో భాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం కో ఆపరేటివ్ బ్యాంకు ఆవరణలో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడు పాల్గొనడం మరియు రాష్ట్ర మాజీ మైనారిటీ ఉపాధ్యక్షులు షబ్బీర్ అహమ్మద్ ,జిల్లా ఉపాధ్యక్షులు పి కృష్ణ యాదవ్ , జిల్లా కార్యదర్శి నరేంద్ర రాజు ,రాజంపేట అసెంబ్లీ కో కన్వీనర్ డాక్టర్ అరిగే రాంప్రసాద్, జనసేన నాయకులు శ్రీ ఎల్లటూరి శివరామరాజు (మాజీ జెడ్పిటిసి) మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ , నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ మాజీ జిల్లా మైనారిటీ వర్క్ బోర్డ్ కార్యదర్శి అమీర్ వార్డు మెంబర్ సుబ్రహ్మణ్యం (మట్టి బాబు) పాల్గొని మరియు జనసేన నాయకులు గురువి గారి వాసు తెలుగుదేశం పార్లమెంటరీ యువ నాయకులు కొండేటి సుదర్శన్లు మండల నాయకులు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది అలాగే బిజెపి రాజంపేట అర్బన్ బిజెపి మండల అధ్యక్షులు బివి రమణయ్య ఒంటిమిట్ట మండలాధ్యక్షులు భాను ప్రకాష్ రాజు , నందలూరు మండల సీనియర్ నాయకులు కోడూరు ఆదినారాయణ , ఏనుగుల బాలాంజనేయులు బిజెపి మండల అధ్యక్షులు చుక్కా శ్రీనివాసులు , ఉపాధ్యక్షులు సివి సుబ్బయ్య , దాసరి వెంకటరమణ గౌడ్ , మండెం నాగేంద్ర , ప్రధాన కార్యదర్శి రాజబోయన మహేష్ , యువ నాయకులు వీరబల్లి జయకుమార్ రెడ్డి , బిజెపి కార్యకర్తలు రాచూరి మురళి లు పాల్గొనడం జరిగినది

## మున్సిపల్ పెట్రోల్ బంకు అవినీతిపై విచారణ, చర్యలు

### అనంతపురం మున్సిపల్ రీజినల్ ఆర్డీ నాగరాజు



**ప్రొద్దుటూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ పెట్రోల్ బంకులో జరిగిన అవినీతిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని అనంతపురం మున్సిపల్ రీజినల్ ఆర్డీ నాగరాజు తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక కొర్రపాడు రోడ్డు లోని మున్సిపల్ పెట్రోల్ బంక్ లో జరిగిన అవినీతిపై విచారణ కు ప్రొద్దుటూరు కు విచ్చేశారు. 2021 వ సంవత్సరం నుంచి మున్సిపాలిటీ పెట్రోల్ బంకులో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ 2022 సంవత్సరం నుంచి 2025 - 2026వ సంవత్సరం వరకు రూ. 1.23 కోట్లకు పైగా అప్పులు ఇచ్చినట్లు ఇప్పటికే విచారణలో వెల్లడైన నేపథ్యంలో ప్రవీణ్ కుమార్ కు సంబంధించిన అకౌంట్ లు అన్నింటిని పరిశీలించి ఎంత మేరా అవినీతి జరిగిందన్న విషయం ప్రభుత్వానికి నివేదిక ఇస్తానని ఆర్డీ వివరించారు. ఖచ్చితంగా విచారణ పూర్తయ్యాక చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2022 వ సంవత్సరం నుంచి ఇప్పటివరకు ఎందుకు మున్సిపల్ పెట్రోల్ బంక్ లావాదేవీలు పరిశీలించలేదన్న విషయం పై విచారిస్తామని తెలిపారు. విచారణ పూర్తయ్యాక బాధ్యులైన కమిషనర్లు, సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని ఆర్డీ వెల్లడించారు.ప్రొద్దుటూరులో ఉన్న లక్ష్మీ ట్రావెల్స్ మూతపడి ఏళ్లు గడుస్తున్న 31 లక్షలు అప్పులు ఇచ్చామని పెట్రోల్ బంక్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ వెల్లడి పై విచారణ జరుపుతామన్నారు. పెట్రోల్ బంకులో వచ్చిన డబ్బును క్రెడిట్ కార్డులకు ఇవ్వడం పై కూడా విచారణ చేస్తున్నామని ఆర్డీ వివరించారు.

# ఆర్టిఐ కమిషనర్ రవి బాబుకు ఘన సన్మానం



కడప రూరల్ మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నేత వంటేరు రవిబాబు యాదవ్ లో ఇటీవల ప్రభుత్వం రాష్ట్ర ఐ ఆర్ టి కమిషనర్ గా నియమించింది. ఆయన నగరానికి విచ్చేయగా, ఆయన నివాసంలో శుక్రవారం మాజీ జిపి గుర్రప్ప కలిసి దృశ్యాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

# ఖాజీపేటలో ప్రకృతి వ్యవసాయ సమన్వయ సమావేశం



ఖాజీపేట మేజర్న్యూస్ : ఖాజీపేట మండల రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ ఆధారిత ప్రకృతి వ్యవసాయ విభాగం ఆధ్వర్యంలో స్థానిక వెలుగు కార్యాలయంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వెలుగు ఎఫ్ పి ఓ డి పి ఎం రఘునాథ్, ఏపిఎం శైలజ, మండల వ్యవసాయ అధికారి నాగార్చన, మండల పరిషత్ సభ్యుడు భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్లో భాగంగా ఖాజీపేట మండలంలోని బి.కొత్తపల్లి, త్రిపురవరం, చెముళ్లపల్లె, పత్తూరు, పుల్లూరు, నాగసానిపల్లె గ్రామాలను కొత్తగా ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ గ్రామాల్లో ఈ సంవత్సరం ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను అమలు చేయనున్నట్లు వెల్లడించారు. భవిష్యత్ తరాల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి వ్యవసాయం ఎంతో అవసరమని వారు పేర్కొన్నారు. మండలంలో ప్రస్తుతం జరుగుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలపై రాధ వివరించారు. ఏపిఎం శైలజ మాట్లాడుతూ ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరిస్తే తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. జిల్లా వెలుగు రైతు ఉత్పత్తిదారుల సంఘాల బాధ్యుడు రఘునాథ్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం అవసరమని, దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశేషంగా ప్రోత్సాహం అందిస్తున్నాయని అన్నారు. మండల పరిషత్ సభ్యుడు భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, అందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. ఖాజీపేట మండలాన్ని ఆదర్శంగా నిలబెట్టేలా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు, మహిళా సంఘాల సభ్యులు, వెలుగు సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రాధ, శివంజనమ్మ, మేరీ, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

# ఎస్ టి యు ఎ పి 2026 క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ



ఖాజీపేట మేజర్ న్యూస్ మండల విద్యాశాఖ కార్యాలయం, బాలికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం ఎస్ టి యు ఏపీ క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సత్యనాగరాజు, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుజాతమ్మ చేతుల మీదుగా ఎస్ టి యు ఎ పి డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి పత్తూరు ఓబన్న, వెంకట్రామిరెడ్డి, కరీముల్లా, జిల్లా మహిళా కమిటీ సభ్యురాలు సి.పద్మ పాల్గొన్నారు. అలాగే మండల అధ్యక్షుడు మలికె శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి జె.సుబ్బారెడ్డి, ఆర్థిక కార్యదర్శి యం.నాగరాజు, సుంకేసుల ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణకు సంఘం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

# గ్రామాలను చెత్తరహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

- ఐదవ తేదీ గ్రామసభలు నిర్వహించాలి
- ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలి
- ఎంపీడీవో సుబ్బారెడ్డి



**దువ్వూరు,మేజర్ న్యూస్** :ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలను పరిశుభ్రంగా, చెత్తరహితంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా 'స్పెషల్ శానిటేషన్ డ్రైవ్' మరియు 'స్పెషల్ గ్రామసభలు' నిర్వహిస్తున్నట్లు దువ్వూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సుబ్బారెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులను సద్వినియోగం చేసుకుంటూ పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుబ్బారెడ్డి మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి జనవరి 4 వరకు గ్రామాల్లోని చెత్త కుప్పలను, పాత వ్యర్థాలను తొలగిస్తారు. పారిశుధ్య కార్మికుల రక్షణ కోసం డిసెంబర్ 24 లోపే కిట్లను పంపిణీ పూర్తి చేయాలన్నారు. గ్రామాల్లో చెత్త ఎక్కువగా వేసే ప్రాంతాలను గుర్తించి, జనవరి 4 లోపు అక్కడ మొక్కలు నాటి సుందరీకరణ చేపట్టాలి. 'చెత్త నుండి సంపద తయారీ' కేంద్రాల్లో అవసరమైన తొట్లు సిద్ధం చేయడం, ఇతర సౌకర్యాలను జనవరి 4 లోపు పూర్తి చేయాలి. జనవరి 5వ తేదీన ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, గ్రామాలను 'చెత్త రహిత గ్రామాలు'గా ప్రకటిస్తారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంపై పలు మార్పులు తీసుకురావడం జరిగింది అని, ఉపాధి హామీ పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎంపీడీవో సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ డిప్యూటీ ఎంపీడీవో మూలే వెంకటరమణారెడ్డి , ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీనారాయణ, ఈసీ ఇందిరా ప్రియాంక, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# క్యూఆర్ కోడ్ తో పట్టాదారు పాసుపుస్తకాలు రైతులకు అందించిన తహాశీల్దార్



**రాజుపాళెంమేజర్ న్యూస్:** రీ సర్వే పూర్తయిన గ్రామాల్లో రైతులకు క్యూ ఆర్ కోడ్ తో కూడిన కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను తహశీల్దార్ మనోహర్ రెడ్డి రైతులకు అందజేశారు శుక్రవారం ఏర్వ పాళెం గ్రామ సచివాలయంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు తొండలదిన్నె ఏర్వపాళెం చిన్న జొన్నవరం గ్రామాలకు సంబంధించి 634 పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు అయ్యాయన్నారు వాటిల్లో జాయింట్ ఎల్ పి ఎం మృతి చెందిన వారు పోను మిగిలిన 386 పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు అందజేస్తామన్నారు కొత్తగా మంజూరైన పట్టాదారుపాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజముద్ర క్యూఆర్ కోడ్ తో పటిష్టమైన పాస్ పుస్తకాలను రైతులకు అందజేస్తున్నామని తాహశీల్దార్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్ స్పెక్టర్ హుస్సేన్ రెడ్డి గ్రామ రెవెన్యూ అధికారులు యల్లారెడ్డి అశోక్ కుమార్ కృష్ణమూర్తి రైతులు పాల్గొన్నారు.

# ఎండిన చెట్టుతో పొంచి ఉన్న ప్రమాదం



ములకలచెరువు, మేజర్న్యూస్,ములకలచెరువు ఆదర్శ పాఠశాల వద్ద చెట్లు నిలువునా ఎండిపోయి ఎప్పుడు కూలుతాయో అన్నట్లు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రస్తుతం ఎండిపోయిన చెట్టు నుంచి గాలికి కొమ్మలు విరిగి స్కూల్ వద్ద పడుతున్నాయి. ఈ పాఠశాలలో సుమారుగా 400 మంది పిల్లలు నిత్యం తిరుగుతుంటారు. విద్యార్థులు క్లాసుల నుండి బయటకు రావాలి అంటే చెట్టు ముందే వెళ్లాల్సి ఉంటుంది. ఏదైనా ప్రమాదం జరుగక మునుపే ఆ చెట్టును తొలగించాలని పాఠశాలకు వచ్చిన పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు. పాఠశాల యాజమాన్యం, ప్రతిరోజు చూస్తూ వెళుతున్నా చూసీచూడనట్లు ఉంటున్నారని విమర్శలున్నాయి. ఇప్పటికైనా స్పందించి ఎండిన చెట్టును తొలగించి ప్రమాదం జరుగకుండా చూడాలని పిల్లల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# కొండుగారిపల్లెలో యన్ యన్ యస్ స్పెషల్ క్యాంపు ప్రారంభం




**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్లలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం విభాగం – 2 ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మల్లిఖార్జున ఆధ్వర్యంలో శుక్రవారంకొండుగారిపల్లె పాఠశాలలోని యన్ యస్ యస్ స్పెషల్ మొదటి రోజు క్యాంపు ప్రారంభ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు యొక్క ఉద్దేశ్యాన్ని తెలిపారు. యన్ యన్ యస్ స్పెషల్ క్యాంపు ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు గ్రామంలో నిర్వహించి పలు సాంఘిక అంశాలపై జాగృతం చేస్తారని తెలిపారు. అందులో భాగంగా క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల హెడ్ మాస్టర్ సుబ్బారెడ్డి, టీచర్ బయపు రెడ్డి, యన్ యన్ యస్ ప్రోగ్రాం ఆఫీసర్– 1 కళ్యాణ్ కుమార్ అధ్యాపకులు డాక్టర్ నరసింహా రెడ్డి,శ్రీను, ఈశ్వరయ్య మరియు వాలంటీర్లు పాల్గొన్నారు.

# నేడు రితీష్ రెడ్డి జన్మదిన వేడుకలు విజయవంతం చేయండి



**కలసపాడు మేజర్న్యూస్ :** బద్వేల్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితీష్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు పోరుమామిళ్ల లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు కలసపాడు మండల రితీష్ రెడ్డి యువసే నాయకుడు జి వినోకుమరరెడ్డి పోకల వెంగళ రాయుడు తెలిపారు ఉదయం 9 గంటలకు వెంకటేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు రక్తదానము శిబిరము అన్నదాన కార్యక్రమం ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు కావున కలసపాడు తెదేపా నాయకులు కార్యకర్తలు రితీష్ రెడ్డి అభిమానులు యువకులు పాల్గొనాలని రితీష్ రెడ్డి యువసేన నాయకుడు జి వినోదకుమారెడ్డి పోకల వెంగళ రాయుడు తెలిపారు

# వేములలో ప్రకృతి వ్యవసాయం సమన్వయ సమావేశం




వేముల మేజర్ న్యూస్: వేముల మండలం లోని స్థానిక శ్రీ శక్తి భవన్ నందు వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రజా భాగస్వామ్య ప్రకృతి వ్యవసాయం సమన్వయ సమావేశాన్ని గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సహకారంతో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెలుగు డి అర్ డి ఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ ఆంజనేయులు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫార్మింగ్ అమలుచేస్తున్న సహజసిద్ధ భూసారవంత వ్యవసాయ కార్యక్రమాలు, ప్రకృతి వ్యవసాయ విధానాల్లో బయో రిసోర్స్ సెంటర్ ద్వారా అందించే జీవ ఎరువులు, కాషాయాలు, క్రిమిసంహారకాలు, ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అనుసంధాన విధానాల పైన వివరించారు. డ్వాక్రా సంఘాలు, గ్రామ సంఘాలు, మండల మహిళా సమాఖ్య సమావేశంలలో ప్రకృతి వ్యవసాయం పైన ప్రత్యేక ఎజెండా పెట్టి చర్చ చేయాల్సిన అవసరం ఉన్నదని గ్రామీణ ప్రాంతాలలో ఖరీఫ్ పంటల కార్యాచరణ ప్రణాళిక తయారీ చేయడంలో గ్రామసమాఖ్య అసిస్టెంట్లు,డ్వాక్రా మహిళ రైతులు చురుకుగా పాల్గొనాలని సూచించారు. అనంతరం ప్రకృతి వ్యవసాయ ఎన్ ఎఫ్ ఏ శ్రీనాథ్ రెడ్డి మాట్లాడుతూ నవధాన్యాలు సాగు ద్వారా భూమిని సహజసిద్ధంగా ఆవు పేడ, ఆవు మూత్రం ద్వారా తయారయ్యే ఎరువులు వాడడం ద్వారా జీవసత్వాలను నింపవచ్చని, ఖర్చులు తగ్గి మెరుగైన దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ సురేష్ పాల్గొన్నారు. వేముల మండలంలో ఉత్తమ ప్రకృతి వ్యవసాయ విధానాలు పాటిస్తున్న ఆదర్శ రైతులు ఆంజనేయులు, రమణ రెడ్డిలకు దుస్సాలువతో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమ్యూనిటీ కోఆర్డినేటర్లు జ్యోతి, జైపాల్, హరికృష్ణ నాగేశ్వరి గంగరాజు ప్రకృతి వ్యవసాయ యూనిట్ ఇన్చార్జిలు అంజన్ రెడ్డి రామ్మోహన్ నాయుడు వెంకటేశు పాల్గొన్నారు.

# రాజముద్రతో పట్టా పాసుబుక్కు పంపిణీ

## ప్రజల సౌకర్యమే కోట విపరీత లక్ష్యం రైతన్నలకు అండగా - చంద్రన్న

### కమలాపురం ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి.

**కమలాపురం మేజర్‌న్యూస్:** ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యే పుత్త కృష్ణ చైతన్య రెడ్డి తెలిపారు శుక్రవారం మండల పరిధిలోని నూతన పట్టాదార్ పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని ఆర్డిఓ జాన్ ఎర్విన్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజల కోసమే పనిచేస్తుందని ఇది ప్రజా ప్రభుత్వమని రైతు సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.ఎన్నికల సమయంలో ప్రతి గ్రామాన్ని తిరిగి గత ప్రభుత్వం చేపట్టిన సర్వే తో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారని జాయింట్ ఎల్పి నెంబర్లు ఇచ్చి రైతులను అనేక విధాలుగా ఇబ్బందులు పెట్టారని ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతు సమస్యలు పరిష్కరిస్తామని ఆనాడ చెప్పి అందుకు అనుగుణంగా నేడు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు,గత వైసిపి ప్రభుత్వం తయారుచేసి పట్టాదార్ పాసు పుస్తకాల మీద జగన్మోహన్ రెడ్డి బొమ్మ ముద్రించుకొని పంపిణీ చేశారని మీ భూమి మీ పట్టాదారు పాస్ బుక్ మీ ఆస్తిపై వారి బొమ్మలెందుకు వేసుకున్నారు అని రైతులు గత ప్రభుత్వానికి తగిన గుణపాఠం నేర్పారన్నారు, కూటమి ప్రభుత్వం రాగానే మొట్టమొదటిగా ఆ చట్టం రద్దుచేసి మీ భూమి మీ హక్కు కింద కొత్త పాస్ బుక్కులు గవర్నమెంట్ ముద్ర వేసి పంపిణీ చేస్తున్నామన్నారు, 15 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని దీంతోపాటు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేశామని ఈ సదస్సులలో 1500 మంది రైతులు అర్జీలు ఇచ్చారని ఈ అర్జీలను విచారించి 90% సమస్యలను పరిష్కరించామన్నారు గత ప్రభుత్వం గ్రామాల్లోని రైతుల అనుమతి లేకుండా వాళ్ళ ఇష్టం వచ్చినట్లు సర్వేలు చేశారని దానివలన అనేక సమస్యలు ఎదురయ్యాయి అన్నారు. ఆ తప్పొప్పులు సరిదిద్దీ తర్వాత ఇప్పుడు మనం ఎలాంటి సమస్యలు రాకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ పట్టాదార పాస్ పుస్తకాల పంపిణీ కూడా ప్రభుత్వం ఇలా గ్రామ సభలు ఏర్పాటుచేసి దాని తర్వాత ప్రతి రైతు నుండి బయోమెట్రిక్ వేయడం ద్వారా మీకు ఇవ్వడం జరుగుతుందనారు ఇంకా ఈ పట్టాదార్ పాస పుస్తకాలపై ఏదైనా ఎవరికైనా సమస్యలు ఉన్నాయని తెలిస్తే వాటిని కూడా పరిష్కరించుకోవచ్చు అన్నారు, ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలనారు గతంలో చాలా మంది మాకు పాస్ పుస్తకాలు లేవు మాకు రాలేదని అర్జీల రూపంలో గ్రామ సభలలో తెలుపుకున్నారని అలాంటి వాళ్లందరికీ త్వరలో పట్టాదారు పాసు పుస్తకాలను అందిస్తామన్నారు. కమలాపురం మండలం చూస్తే ఇప్పటివరకు 24 గ్రామాల్లో ఇప్పటికి 20 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందని ఇక రెండు గ్రామాలు మాత్రమే కోగటం, చిన్న చెప్పలి, గ్రామాలలో మాత్రమే మిగిలి ఉందని దానిని కూడా త్వరలో పూర్తి చేసి రైతులకు పట్టాదార్ పాసు పుస్తకాలను పంపిణీ చేస్తామన్నారు. ఇంకా ఏదైనా భూ సమస్యలు ఉంటే మీరు అర్జీలు ఇస్తే స్వీకరిం చి వాటిని కూడా పరిష్కరించడం జరుగుతుందనార ముఖ్యంగా ప్రభుత్వం రెవెన్యూ శాఖ తరపున ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేది కోసం



పాటుపడుతుందన్నారు, రైతులకు ఏ కష్టం వచ్చినా కూటం ప్రభుత్వం అండగా ఉంటదని ఉల్లి రైతులకి తీరని నష్టం వస్తే ముందు కర్నూలు జిల్లా వరకు కంపేర్ చేస్తే దాన్ని కడప జిల్లా కూడా తీసుకురావాలని మన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు మేము అందరం కలిసి సీఎం దృష్టికి తీసుకెళ్లామని ఇందులో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చమ నాయుడు యొక్క ప్రోత్సాహంతో మా దగ్గరుండి ఆయన సీఎం గారితో మాట్లాడి ఉల్లి రైతులను ఆదుకునేందుకు నిధులు వచ్చేందుకు ఎంతగానో కృషి చేశారన్నారు వారితోపాటు జిల్లా కలెక్టర్ కూడా దీని వెనకాల చాలా కృషి ఉందని వారి ప్రోత్సాహంతో ఎట్టకేలకు డబ్బులు అయితే రిలీజ్ చేయడం జరిగిందనారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శివరామిరెడ్డి,ఎంపీడీవో కే జి య, టిడిపి నాయకులు వాసుదేవరెడ్డి, జనార్దన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ రాఘవరెడ్డి, కంకర సుబ్బారెడ్డి, దివాకర్ రెడ్డి ఎల్లారెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## చింతకొమ్మదిన్నెలో ఈ నెల 7వ తేదీ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం

**చింతకొమ్మదిన్నె మేజర్‌న్యూస్:** చింతకొమ్మదిన్నె మండల కార్యాలయం వారి ఆదేశాల మేరకు, మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 07 వ తేది ఉదయం 10:30 గంటలకు మండల కార్యాలయంలో నిర్వహించనున్నారు. ఈ సమావేశానికి సంబంధించి సంబంధిత మండల స్థాయి అధికారులకు నోటీసులు జారీ చేసినట్టు తెలియజేశారు. మండల స్థాయి అధికారులు తమ శాఖలతో సంబంధమైన వివరాలు/నివేదికలు ఒకే ఏ4 పేపర్ పరిమితిలో సమర్పించాలని ఆదేశించబడింది. ఈ సమావేశం లో వ్యవసాయ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, రెవెన్యూ శాఖ, గ్రామీణ నీటిపారుదల, పారిశుద్ధ్య శాఖ, విద్యాశాఖ, ఉపాధి హామీ పథకం, శ్రీశిశు సంక్షేమ శాఖ, పశు వైద్య శాఖ, విద్యుత్ శాఖ, వెలుగు, గృహ నిర్మాణ శాఖ, సాంఘిక సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, రోడ్లు భవనాలు, నీటిపారుదల శాఖల అధికారులు తప్పకుండా హాజరై, అవసరమైన నివేదికలను సమర్పించాలని కోరడమైనది. ఈ సమావేశంలో ప్రజల సంక్షేమానికి సంబంధించిన పలు ముఖ్యమైన అంశాలు చర్చించబడి, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మార్గదర్శకాలు రూపొందించే అవకాశం ఉందని ఒక ప్రకటనలో తెలియజేశారు.

## కాంట్రాక్ట్ కార్మికులకు సంక్రాంతి కానుకగా అరియర్స్ విడుదల

### చీఫ్ ఇంజనీర్ కృష్ణ కుమార్‌కు కాంట్రాక్ట్ కార్మిక సంఘం కృతజ్ఞతలు



**కడప మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 3045 కడప జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో చీఫ్ ఇంజనీర్ కృష్ణ కుమార్, కడప వారిని కలసి నూతన సంవత్సరం 2026 లో అడుగుపెట్టినందున శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులకు రావలసిన అరియర్స్ విషయమై చర్చించగా, 01,04, 2022 నుండి 2023 వరకు పెండింగ్‌లో ఉన్న అరియర్స్‌ను నూతన సంవత్సరం సందర్భంగా మొదటి విడతగా ఈ నెల జనవరిలో సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు చీఫ్ ఇంజనీర్ కృష్ణ కుమార్ హామీ ఇవ్వడం జరిగిందని, ఈ నిర్ణయానికి గాను ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ 3045 కడప జిల్లా కమిటీ తరపున, మొత్తం 24,600 మంది కాంట్రాక్ట్ కార్మికుల తరపున, అలాగే ముఖ్యంగా కడప జోన్ పరిధిలోని నాలుగు జిల్లాల కార్మికుల తరపున చీఫ్ ఇంజనీర్ కడప వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పి. సుబ్బరాయుడు, జనరల్ సెక్రటరీ ఎం. శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పి. రమేష్ బాబు, ఖజానాదారు జి. వెంకటరమణ, హరికృష్ణ, నిత్య, హరి తదితర కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, అలాగే చీఫ్ ఇంజనీర్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

### నీటి సంఘం అధ్యక్షుడు గంగసాని వెంకటరెడ్డి

**కలసపాడు మేజర్ న్యూస్ :** రైతులకు ఎటువంటి భూ సమస్యలు లేకుండా చేయాలనే ప్రధాన లక్ష్యంతో ప్రభుత్వం రీ-సర్వే నిర్వహించి పట్టాదారు పాస్ బుక్కుల పంపిణీ కార్యక్రమాలు చేపట్టిందని నేటి సంఘం అధ్యక్షుడు గంగసాని వెంకటరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని తంబళ్లపల్లెలో శుక్రవారం పట్టాదారు పాస్బుక్కులు పంపిణీ కార్యక్రమంలో ఆయన హాజరయ్యారు. తాసిల్దార్ మధురవాణి డిప్యూటీ తాసిల్దార్ మోహన రాజు, ఆర్ ఐ సింధుజ, లతో కలసి లబ్ధిదారులకు పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. రైతులకు భూముల విషయంలో ఎటువంటి సమస్య లేకుండా రీ-సర్వే జరిపించి నూతన పట్టాదారు పాసుబుక్కును పంపిణీ చేస్తుందన్నారు.. కావున ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి రైతుల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందన్నారు. రీ-సర్వే జరగని గ్రామాలలో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉమామహేశ్వర్ రెడ్డి డీలర్ దాదా హయత్ లబ్ధిదారులు పాల్గొన్నారు..

## ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పని సరిగా ధరించాలి..

### హెల్మెట్ ధరించకపోతే రూ.1,000 జరిమానా కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి హెచ్చరిక



**కడప క్రైమ్ మేజర్‌న్యూస్ :** రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యం హెచ్చరికలు జారీ చేస్తున్నా కొందరు వాహనదారులు అవేవీ పట్టించుకోవటం లేదు. రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం చాలా సందర్భాల్లో ప్రమాదాలకు దారితీస్తుంది. ఈ క్రమంలోనే కడప జిల్లా ఎస్.పి నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ రూల్స్ పాటించని వారి విషయంలో కడప ట్రాఫిక్ పోలీసులు కఠినంగా వ్యవహరించేందుకు సిద్ధమయ్యారు. ఇకపై హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే రూ. 1,000 జరిమానా విధిస్తామని శుక్రవారం కడప ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి తెలిపారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు కోల్పోయే రిస్క్ మూడు రెట్లు ఎక్కువగా ఉంటుందని సి.ఐ అన్నారు. ఈ క్రమంలోనే కడప నగరంలో వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కోరారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ట్రాఫిక్ సి.ఐ సురేష్ రెడ్డి సూచించారు.

## జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు కరపత్రాన్ని విడుదల చేసిన మైదుకూరు డీఎస్పీ

### హెల్మెట్ మా శాసనం కాదు, హెల్మెట్ మీ సంక్షేమం



మైదుకూరు మేజర్‌న్యూస్: 37 వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు (01.01.2026 నుండి 31.01.2026) లో భాగంగా శుక్రవారం మైదుకూరు డీఎస్పీ జి రాజేంద్రప్రసాద్ , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బద్వేల్ ఎం వి శేఖర్ రావు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత గురించి కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది. నిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన దారులు 30% దాకా చనిపోతున్నారని, కడప జిల్లా వ్యాప్తంగా 2020 సంవత్సరంలో మొత్తం 1175 ప్రమాదాలు జరిగి 457 మంది చనిపోగా అందులో కేవలం ద్విచక్ర వాహనాల ద్వారా 359 ప్రమాదాలు జరిగి 136 మంది చనిపోవడం జరిగినది. అందులో హెల్మెట్ ధరించని వారే అధిక శాతం. హెల్మెట్ పెట్టుకుంటే ఏదైనా ప్రమాదం జరిగినా కూడా తలకు గాయం కాకుండా, తద్వారా మరణించకుండా బయట పడవచ్చు.పెద్ద పెద్ద సినీ హీరోల, క్రీడాకారుల, రాజకీయ ప్రముఖుల కుమారులు మరియు యువత హెల్మెట్ ధరించని కారణంగా మరణించడం మనకందరికి తెలిసిన విషయమే. మోటారు వాహన చట్టం 1988, సెక్షన్ 129 ప్రకారం ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు అతని వెనుక కూర్చొన్నవారు హెల్మెట్ను ధరించాలి. హెల్మెట్ కూడా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ప్రకారం IS4151 ఉన్నదే వాడాలి. ధర తక్కువలో దొరుకుతున్నాయని నాసిరకం హెల్మెట్ వాడడంవల్ల లాభం లేదు.సుప్రీంకోర్టు కూడా ద్విచక్ర వాహనదారు లందరు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేవిధంగా చట్టాన్ని అమలు చేయాలని అన్ని రాష్ట్రాలను ఆదేశించడం జరిగింది. మోటార్ వాహనచట్టం రూలు 138 (యఫ్) ప్రకారం డీలర్ ద్విచక్రవాహనం అమ్మేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్తో పాటు అమ్మవలెనని నిర్దేశిస్తున్నది. దీనిపై డీలర్లందరికి అవగాహన కల్పించడమైనది.కావున మిమ్ములను మీ కుటుంబాన్ని రహదారి ప్రమాదాలలో కాపాడుకొనేందుకు తప్పనిసరిగా హెల్మెట్ ధరించండి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు అర్బన్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి మరియు ఎస్సై చిరంజీవి పాల్గొన్నారు.